
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 87 | ది.8-6-2024 | విజయవాడ | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.3/-


## సీఎంగా 12 న చంద్రబాబు ప్రమాణస్వీకారం



**అమరావతి, జూన్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 12న, ఉ.11.27 గంటలకు ప్రమాణం చేయనున్నారు. గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసరపల్లి ఐటీ పార్క్ వద్ద సీఎంగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలు రాష్ట్రాల సీఎంలు రానున్నారు.

# మోడీకి ఆరు నెలలు టార్గెట్ ఇచ్చిన చంద్రబాబు అండ్ నితీష్!

### అలా ఎవరినీ సంప్రదించ అవసరం లేకుండా అంతా సాఫీగా సాగిపోయింది.



**నరేంద్ర మోడీ అరవీర భయంకర వీరుడు. అజేయుడు. ఓటమి ఎరుగని మహా నాయకుడు. ఇలా ఎన్నో బిరుదులతో ఆయన వర్ధిల్లారు. పదేళ్ల పాటు తన కత్తికి ఎదురులేకుండా నిలిచారు. దేశంలో తాను అనుకున్నది చేయగలిగారు. దానికి కారణం బీజేపీకి కేంద్రంలో సొంతంగా పూర్తి మెజారిటీ ఉండడం. అలా ఎవరినీ సంప్రదించ అవసరం లేకుండా అంతా సాఫీగా సాగిపోయింది. కానీ ఇపుడు కంప్లీట్ గా సీన్ మారిపోయింది. మోడీ ఇద్దరి మీద ఆధార పడ్డారు. ఇది మోడీ టోటల్ పాలిటిక్స్ లోనే ఎపుడూ ఫేస్ చేయని పొలిటికల్ ఎక్స్‌పీరియెన్స్ అని చెప్పాలి.**

**న్యూఢిల్లీ,జూన్ 7 (వార్తాప్రభ) :** గుజరాత్ లో పదమూడేళ్ళు సీఎం గా చేసినా పదేళ్ళు కేంద్రంలో పీఎం గా చేసినా మోడీ మాటే శాసనం. ఆయన ఒకసారి నిర్ణయం తీసుకుంటే తిరుగే లేదు. కానీ అలాంటిది మోడీ ఇపుడు ఇద్దరు బలమైన ప్రాంతీయ పార్టీ అధినేతల మీద ఆధారపడి ముచ్చటగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ ఇద్దరూ కూడా అనన్య సామాన్యులు. మోడీ కంటే ముందే రాజకీయాల్లో ఉండి పదవులు చేపట్టిన వారు. ధక్కామొక్కీలు తిన్నవారు. వారే ఏపీకి చెందిన టీడీపీ అధినేత చంద్రబాబు. అలాగే బీహార్ కి చెందిన నితీష్ కుమార్. ఈ ఇద్దరూ సర్వ జనామోదం పొందిన వారు. అంటే అన్ని పార్టీలలో వారికి మిత్రులు ఉన్నారు అని అర్థం. బీజేపీ కాంగ్రెస్ ల మధ్య ఆజన్మ వైరం ఉంది. కానీ ఈ ఇద్దరూ కూడా అటు కాంగ్రెస్ లోనూ సులువుగా పొత్తు కలపగలరు, అలాగే బీజేపీతో కలసి నడవగలరు. ఇక కేంద్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమికి 233 సీట్లు దక్కాయి. దాంతో కూటమి కేవలం నలభై సీట్ల తేడాతో అధికారానికి దగ్గరలో ఉంది. బీజేపీకి 240 సీట్లు దక్కాయి. దాంతో 32 సీట్ల గ్యాప్ తో ఉంది. ఎన్నికలకు ముందు మోడీ చేసిన మంచి పని ఏమిటి అంటే చంద్రబాబుని నితీష్ కుమార్ ని ఎన్డీయే జట్టులోకి తీసుకోవడం. అలా అంతా కలసి పోటీ చేసి విజయం సాధించారు. దాంతో ఎన్డీయే మిత్రులుగా బాబు నితీష్ నిబద్ధతతో వ్యవహరిస్తూ ఎన్డీయే కూటమిలో ఉన్నారు. మోడీని ప్రధానిగా చేసేందుకు వారు అంగీకారం చెబుతూనే ఆరు నెలల కచ్చితమైన సమయం మోడీకి ఇచ్చారు అని ప్రచారం ఢిల్లీ స్థాయిలో సాగుతోంది. ఈ ఏడాది డిసెంబర్ లోగా అంటే 2024 క్యాలెండర్ ఇయర్ ముగిసేలోగా కేంద్రం తమ రాష్ట్రాలకు మేలు చేసే విధంగా హామీలను తీర్చకపోతే మాత్రం తాము చేయాల్సింది చేస్తామన్నట్లుగా బాబు నితీష్ కుమార్ ల కండిషన్ ఉంది అని అంటున్నారు. అంటే కేవలం ఆరు నెలల సమయం మాత్రమే ప్రధాని పీఠం మీద మోడీని ఉంచి తమ రాష్ట్రాలకు తాము కోరుకున్న అభివృద్ధి చేసుకోవాలని వారి ఆలోచనగా ఉంది. వాటిని చేస్తే మోడీకి సపోర్ట్ కంటిన్యూ అవుతుంది లేకపోతే లేదు అన్నట్లుగానే ఈ ప్రచారం ఉంది. ఇంతకీ ఆ కండిషన్లు ఏమిటి అంటే చంద్రబాబు అనేక రకాలైన హామీలు ఇచ్చి ఏపీలో అధికారం చేపట్టారు.

ఏపీ చూస్తే అప్పుల కుప్పగా ఉంది. బాబు ఇచ్చిన హామీలు అన్నీ తీర్చాలీ అంటే పది లక్షల కోట్ల రూపాయలు అవసరం పడతాయి. అలా ఉదారంగా అంత పెద్ద మొత్తాన్ని ఏపీకి సాయంగా చేయమని బాబు కోరినట్లుగా చెబుతున్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసుకోవాలి. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి కూడా కేంద్రం నుంచి భారీ ఎత్తున ఆర్థిక సాయం రావాలి. ఇక నితీష్ కుమార్ కూడా బీహార్ విషయంలో కొన్ని కచ్చితమైన హామీలు తీసుకున్నారు అని అంటున్నారు. బీహార్ స్టేట్ లో ఉన్న సమస్యల మీద ఆయన కేంద్రం సాయం కోరుతున్నారు. దాంతో ఆరు నెలల సమయం ఇచ్చారు. ఆరు నెలల సమయంలో ఈ హామీలు అన్నీ మోడీ తీర్చకపోతే ఎన్డీయేకు రాం రాం చెప్పడానికి ఈ నేతలు ఇద్దరూ సిద్ధపడతారా అంటే అవును అని ఢిల్లీ వర్గాలు అంటున్నారు. ఈసారి అంటే ఈ టెర్మ్ లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఇండియా కూటమి పట్టుదలగా ఉంది అని అంటున్నారు. ఇక బీహార్ లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తో నితీష్ టచ్ లో ఉన్నారు. అలాగే కాంగ్రెస్ అగ్ర నేతలతో కూడా ఆయన టచ్ లో ఉన్నారు. నితీష్ కి ఈ జంపింగులు అలవాటే అని కూడా అంటున్నారు. మరో వైపు చంద్రబాబు కూడా కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తో టచ్ లో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. కాంగ్రెస్ నుంచి బాబుకు భారీ ఆఫర్లు వచ్చినా ఆయన పొత్తు ధర్మం ఏపీ క్షేమం దృష్టిలో ఉంచుకునే మోడీకి మద్దతు ఇచ్చారు అని అంటున్నారు. చెప్పినట్లుగా ఏపీకి మోడీ సాయం చేయకపోతే మాత్రం అటు నితీష్ ఇటు చంద్రబాబు ఎన్డీఏకు గుడ్ బై కొట్టినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. అదే టైం లో ఇండియా కూటమి వైపు వారు అడుగులు వేసినా వేస్తారు అని అంటున్నారు. మొత్తానికి మోడీ పీఎం కుర్చీ మూడు నాళ్ళ ముచ్చటేనా అంటే ఢిల్లీ సర్కిల్స్ లో వినిపిస్తున్న మాటను బట్టి అదే నిజం అని అంటున్నారుట.

# జగన్ కు సోనియా గాంధీ ఫోన్.. వైసీపీ వ్యూహం ఇదేనా..?



**న్యూఢిల్లీ,జూన్ 7 (వార్తాప్రభ) :** వైసీపీ అధినేత జగన్ ను ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సంప్రదించారా..? ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని జగన్ ను ఆమె అభ్యర్థించారా..?అనే అంశంపై ఏపీ రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. సెంట్రల్ లో ఈసారి ఏ పార్టీ సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజార్టీ రాకపోవడంతో ఇండియా కూటమి కూడా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా ఎన్డీయే కూటమిలో కింగ్ మేకర్ లుగా మారిన టీడీపీ, జేడీయూలను కాంగ్రెస్ అగ్రనేతలు సంప్రదించారని ఈ క్రమంలోనే ఏపీలో నాలుగు సీట్లను గెలుచుకున్న వైసీపీని కూడా కాంగ్రెస్ సంప్రదించినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోనియా గాంధీ స్వయంగా జగన్ కు ఫోన్ చేశారని, ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారనే టాక్ నడుస్తోంది. అందుకు జగన్ సున్నితంగా తిరస్కరించారని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కేంద్రంలోని ఎన్డీయే కూటమికి జగన్ వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఎలాంటి చిక్కులు ఎదుర్కొంటారో ఆయనకు తెలియనిది కాదు. అందుకే భవిష్యత్ రాజకీయాల దృష్ట్యా ఈ ప్రతిపాదనను జగన్ తిరస్కరించారని అంటున్నారు. అయితే, కేవలం నాలుగు సీట్లను మాత్రమే గెలుచుకున్న జగన్ ను సోనియా గాంధీ సంప్రదించే అవకాశం ఉందా..? అదే సమయంలో జగన్ ను పార్టీ పెద్దలు సంప్రదిస్తే షర్మిల ఊరుకునేవారా..? అంటే రాజకీయాల్లో ఇలాంటి వాటిని కొట్టిపారేయలేం కానీ, షర్మిలను సంప్రదించకుండా జగన్ ను కాంగ్రెస్ నేతలు సంప్రదించే అవకాశం ఎంతమాత్రం లేదు. జగన్ ను సోనియా గాంధీ సంప్రదించారని జరుగుతోన్న ప్రచారమే నిజమైతే షర్మిల నుంచి ఏదో ఒక రియాక్షన్ వచ్చి ఉండేదని%ౌ%ప్రస్తుతం అలాంటిదేమీ లేకపోవడంతో ఈ ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, ఈ ప్రచారాన్ని వైసీపీ నేతలే కావాలని ఉద్దేశ పూర్వకంగా ప్రచారం చేస్తున్నారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. కేంద్రంలో కింగ్ మేకర్ గా టీడీపీ మారడంతో జగన్ తో కాంగ్రెస్ సంప్రదింపుల అంశాన్ని తెరమీదకు తీసుకొస్తే%ౌ%బీజేపీ పెద్దలు జగన్ కు కూడా ప్రాధాన్యత ఇస్తారనే వ్యూహంలో భాగంగా ఈ ప్రచారం మొదలు పెట్టారన్న టాక్ వినిపిస్తోంది.

# ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరబ్ కుమార్ ప్రసాద్



**అమరావతి,జూన్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నీరబ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.నీరబ్ కుమార్ ప్రసాద్ ను సిఎస్ గా నియమిస్తూ రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టి సంఖ్య 1034 ద్వారా ఆదేశాలు జారీ చేయగా శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో సిఎస్ చాంబరులో తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు మరియు విజయవాడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానాల వేద పండితుల దివ్య ఆశిస్సుల మధ్య నీరబ్ కుమార్ ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.బాధ్యతలు స్వీకరించిన పిదప ఆయన మాట్లాడుతూ ముందుగా సిఎస్ గా పనిచేసే అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేయనున్న ఎన్.చంద్రబాబు నాయుడు వారికి కృతజ్ఞతలు తెలిపారు.సహచర కార్యదర్శులు,శాఖాధిపతులు,ఇతర అధికారులు,సిబ్బంది సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్ళేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా పనిచేసి వివిధ అభివృద్ధి సంక్షేమ పధకాలను క్షేత్ర స్థాయిలో మరింత సమర్ధవంతంగా అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోను ముందంజలో నిలిపేందుకు తన సాయశక్తులా కృషి చేస్తానని సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఏడి కార్యదర్శి సురేశ్ కుమార్,స్పెషల్ సిఎస్ లు గోపాల కృష్ణ ద్వివేది,రజత్ భార్గవ,కె.విజయానంద్,పిసిసిఎఫ్ వై.మధుసూదన్ రెడ్డి,ముఖ్య కార్యదర్శులు కె.సునీత,ప్రవీణ్ ప్రకాశ్,ప్రద్యుమ్న,ఐటి కార్యదర్శి కె.శశిధర్,సర్వీసెస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్, కార్యదర్శి,గనుల శాఖ కార్యదర్శి శ్రీధర్,పౌరసరఫరాలశాఖ కమీషనర్ హెచ్.అరుణ్ కుమార్,హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి విజయకుమార్,దేవాదాయ శాఖ కమీషనర్ ఎస్.సత్య నారాయణ,ఇఫ్ఎస్టి స్పెషల్ సెక్రటరి డా.చలపతి రావు,ఇంకా పలువురు ఉన్నతాధికారులు, ఇతర అధికారులు,ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు,సిఎస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది సిఎస్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**సి.ఎస్. నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ ప్రస్థానం..** బిటెక్.మెకానికల్ ఇంజనీరింగ్ చేసి సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ 1988లో పశ్చిమ గోదావరి జిల్లాలో అసిస్టెంట్ కలక్టర్(ట్రైనీ)గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి 1990లో తూర్పు గోదావరి సబ్ కలక్టర్ గా,రంపచోడవరం సబ్ కలక్టర్ గాను,1991లో ఏటూరు నాగారం పిఓ ఐటిడిఏగా,1992లో కృష్ణా జిల్లా పిడి డిఆర్డిఏగాను పనిచేశారు.1993లో కృష్ణా జిల్లా జాయింట్ కలక్టర్ గా,1996లో ఖమ్మం కలక్టర్ గా,1998లో చిత్తూరు కలక్టర్ గా పనిచేశారు.1999లో యువజన సంక్షేమశాఖ డైరెక్టర్ మరియు శాప్ ఎండిగా పనిచేసి 2000 ఏడాదిలో కేంద్ర సర్వీసులకు డిప్యుటేషన్ పై వెళ్ళారు.2005లో రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ విసి అండ్ ఎండిగా,2007లో పరిశ్రమల శాఖ కమీషనర్ గా,2009లో మత్స్యశాఖ కమీషనర్ గా,ఎపి ఎస్ హెచ్సి ఎండిగా పనిచేశారు.అదే విధంగా 2012లో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి సంస్థ కమీషనర్ గా,రాష్ట్ర విభజన అనంతరం 2014లో జిఏడి ముఖ్య కార్యదర్శి గాను,2015లో వైఏటిసి ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు.2017లో కార్మిక ఉపాధి కల్పన మరియు శిక్షణ శాఖ ముఖ్య కార్యదర్శిగా,2018లో టిఆర్అండ్బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా, 2019లో రాష్ట్ర పర్యావరణ,అటవీ,శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించారు.అనంతరం 2019 నవంబరు నుండి చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ (సిసిఎల్ఏ)గా పనిచేసి,2022 ఫిబ్రవరి 23 నుండి రాష్ట్ర పర్యావరణ,అటవీ,శాస్త్ర సాంకేతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించగా ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

# రాష్ట్రపతిని కలిసి లేఖలు అందించిన నడ్డా, చంద్రబాబు తదితరులు

- బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా మోదీ
- తీర్మానాన్ని సమర్థిస్తూ మద్దతు లేఖలు అందించిన ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు
- ఆ లేఖలను కూడా రాష్ట్రపతి అందించిన నడ్డా, చంద్రబాబు తదితరులు
- మరి కొన్ని గంటల్లో క్యాబినెట్ మంత్రుల వివరాలు వెల్లడయ్యే అవకాశం



**న్యూఢిల్లీ,జూన్ 7 (వార్తాప్రభ) :** ఎన్డీయే కూటమి భాగస్వామ్య పక్షాల నేతలు ఈ సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా మోదీని ఎన్నుకున్నామని ఆ మేరకు ద్రౌపది ముర్ముకు లేఖ అందించారు. ఈ తీర్మానాన్ని సమర్ధిస్తూ ఎన్డీయే కూటమి పార్టీలు ఇచ్చిన మద్దతు లేఖలను కూడా రాష్ట్రపతికి సమర్పించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నితీశ్ కుమార్, ఏక్ నాథ్ షిండే, కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్, అనుప్రియ పటేల్ తదితరులు రాష్ట్రపతి భవన్ కు వచ్చి ద్రౌపది ముర్మును కలిశారు. కాగా, ఈ రాత్రికి గానీ, రేపు ఉదయం గానీ కేంద్ర క్యాబినెట్ సభ్యుల వివరాలు వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ఎన్డీయే నాయకత్వం కసరత్తులు ముమ్మరం చేసింది.

# ఏపీలో వాలంటీర్ల పరిస్థితి ఏమిటి?...తెరపైకి సరికొత్త సమాధానాలు!

**విజయవాడ, జూన్ 7 (వార్తాప్రభ) :** వాలంటీర్ వ్యవస్థ కొనసాగడం అనే విషయంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయని అంటున్నారు. ఏపీలో ప్రజలు వైసీపీకి ఊహించని షాక్ ఇవ్వడంతో పాటు కూటమికి సైతం ఊహించని మెజారిటీ కట్టబెట్టారనేది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశం అవుతున్న పరిస్థితి. ఈ సమయలో భారీ మెజారిటీతో కూటమి అధికారంలోకి రావడంతో వైసీపీ శ్రేణులపై దాడులు, ఆ నేతల పేర్లున్న శిలాఫలకాలు ధ్వంసం చేయడం వంటి కార్యక్రమాలు నడుస్తున్నాయి. దీంతో... వాలంటీర్ వ్యవస్థ కొనసాగడం అనే విషయంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయని అంటున్నారు. అవును... ఏపీలో వైసీపీకి ప్రతిపక్ష హెూదా కూడా కట్టబెట్టకపోవడంతో... ఇక చంద్రబాబు తీసుకునే నిర్ణయాలకు ఏమాత్రం ఆటంకాలు ఉండవనే చర్చ ఏపీలో బలంగా వినిపిస్తుంది. దానికి తోడు కేంద్రంలోనూ అధికారంలో ఉన్నది కూటమే కావడంతో అటు నుంచి కూడా ఎలాంటి ఇబ్బందులూ ఉండవని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో... ఎన్నికల సమయంలో వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలు, అనంతరం ఇచ్చిన హామీలపై చర్చ మొదలైంది. ఏపీలో ఫలితాలు వెలువడిన వెంటనే స్పందించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్... వాలంటీర్ వ్యవస్థపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... వైసీపీ తీసుకొచ్చిన వాలంటీర్, సచివాలయ వ్యవస్థలే తమ కొంప ముంచాయని తెలిపారు. ప్రధానంగా వాలంటీర్ వ్యవస్థ వల్లే ప్రజలకు - నేతలకూ మధ్య భారీ గ్యాప్ వచ్చిందని అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో గ్రౌండ్ లెవెల్ లో కార్యకర్తలకూ విలువ దక్కలేదన్నట్లుగా తెలిపారు! ఇదే సమయంలో మాజీమంత్రి సిదిరి అప్పలరాజు కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇందులో భాగంగా... వాలంటీర్ల వల్ల తమకూ - తమ ప్రభుత్వానికీ మధ్య గ్యాప్ ఏర్పడిందని అన్నారు. ఈ వాలంటీర్ వ్యవస్థ వల్ల కొన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నేతలు తమకు సముచిత స్థానం దక్కలేదనే విషయాన్ని వెల్లడించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో... ఏపీలో వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందా లేదా అనే చర్చ బలంగా జరుగుతుంది. వాస్తవానికి ఎన్నికలకు ముందు ఏపీలో వాలంటీర్ వ్యవస్థపై అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్ లు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. అయితే ఎన్నికలు సమీపించిన వేళ వారి జీతం రూ.10,000 ఇస్తామని హామీ ఇచ్చారు. అయినప్పటికీ కొంతమంది రాజీనామా చేసినా ఇంకా 2 లక్షల మంది వాలంటీర్లు ఉన్నారు! ప్రధానంగా వాలంటీర్ వ్యవస్థ వల్ల ప్రధానంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందనే మాటలు కూడా ఒకవైపు నుంచి బలంగా వినిపిస్తున్నాయి.

# రెండు నెలల్లో జగన్ విషయంలో సంచలనమేనా?



**విజయవాడ, జూన్ 7 (వార్తాప్రభ) :** ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ కి రానున్న రెండు నెలలూ గడ్డు రోజులేనా అన్న చర్చకు తెర లేస్తోంది ఏపీ మాజీ సీఎం వైసీపీ అధినేత వైఎస్ జగన్ కి రానున్న రెండు నెలలూ గడ్డు రోజులేనా అన్న చర్చకు తెర లేస్తోంది. ఎందుకంటే జగన్ మీద 2012 నుంచి కేసులు ఉన్నాయి. ఆయన ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని జగన్ మీద సీబీఐ కేసులు నమోదు చేసింది. ఈ కేసుల విషయంలో జగన్ పదహారు నెలల పాటు జైలులో ఉన్నారు. ఆయన 2013 సెప్టెంబర్ లో బయటకు వచ్చినప్పటికీ కేసులు మాత్రం అలాగే ఉన్నాయి. ప్రజా ప్రతినిధుల మీద ఉన్న కేసులు సత్వరమే పరిష్కరించాలని అత్యున్నత న్యాయ స్థానం సైతం ఆదేశించింది. ఈ నేపథ్యంలో జగన్ కేసుల విషయం ఇపుడు మరోసారి చర్చకు వస్తోంది. ఆయన పార్టీ వైసీపీ దారుణమైన పరాజయం పాలు అయ్యాక ఇపుడు జగన్ కి కష్టాలు ఒక్కోటిగా చుట్టుముట్టుకుని వస్తున్నాయని అంటున్నారు. దాంతో పాటు ఆయన మీద పెట్టిన కేసుల విషయంలో విచారణ సీబీఐ కోర్టులో వేగవంతం కానుంది అని అంటున్నారు. జూన్ 19 నుంచి ఈ కేసుల విచారణ సాగనుంది అని అంటున్నారు. రెండు నెలల్లోగా ఈ కేసులను పరిష్కరించాలని తెలంగాణా హై కోర్టు సీబీఐ కోర్టుని ఆదేశించిన నేపధ్యంలో చాలా కీలక పరిణామాలు చోటు చేసుకోనున్నాయని అంటున్నారు. ఈ పరిణామాల నేపధ్యంలో జగన్ కేసులలో విచారణ ఒక్కసారిగా వేగం పుంజుకునే అవకాశం ఉంది. జగన్ కేసులో 127 మంది నిందితుల విషయంలో డిశ్చార్జి పిటిషనను ఈ నెల 19 నుంచి ప్రారంభిస్తున్నారు. ఇక మీద ఈ కేసులకు సంబంధించి రెగ్యులర్ విచారణ కొనసాగుతుందని అంటున్నారు. దీంతో జగన్ కూడా ప్రతీ వారం ఈ కేసుల విచారణ సందర్భంగా సీబీఐ కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని అంటున్నారు. ఏకంగా 13 ఏళ్ల నాటి కేసులు ఇవి. జగన్ తన తండ్రి వైఎస్సార్ సీఎం గా ఉండగా అక్రమంగా ఆస్తులు పోగేసుకున్నారు అన్న ఈ కేసుల విషయంలో రెగ్యులర్ విచారణ కనుక మొదలెడితే ఏ పరిణామాలకు దారి తీస్తాయన్నది చూడాల్సి ఉంది. అనుకున్నట్లుగానే రెండు నెలల వ్యవధిలో ఈ కేసుల విషయంలో విచారణ ముగిసి తీర్పు వెలువడితే మాత్రం సంచలనాలే నమోదు అవుతాయని అంటున్నారు. ఒక విధంగా చూస్తే వైసీపీకి ఇది రాజకీయంగా అత్యంత విషమ పరిస్థితి ఉంది. ఈ నేపధ్యంలో జగన్ కేసుల విషయంలో కీలక పరిణామాలు కనుక చోటు చేసుకుంటే అవి ఎటు వైపునకు దారి తీస్తాయన్న చర్చ కూడా మొదలైంది. ఏది ఏమైనా ఏపీలో వైసీపీకి టోటల్ గా బ్యాడ్ డేస్ స్టార్ట్ అయ్యాయనే అంటున్నారు. వీటిని ఫేస్ చేస్తూ ఎలా ముందుకు సాగుతారు అన్న దాని మీదనే పార్టీ ఫ్యూచర్ ఆధారపడి ఉంది అని అంటున్నారు.

# సిట్ కార్యాలయం నుంచి కీలక ఫైళ్ల గల్లంతు?

**అమరావతి,జూన్ 7 (వార్తాప్రభ) :** సిట్ కార్యాలయం నుంచి కీలక ఫైళ్లు గల్లంతు అయినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ వచ్చిన వెంటనే ఎందుకైనా మంచిదని అధికారులు సర్దేసినట్టు సమాచారం. స్కిల్ కేసుతో సంబంధమున్న మరి కొన్ని కేసుల్లో ఫైళ్లు మాయం చేశారని పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ కేసులో డబ్బు చేతులు మారినట్టు ఆధారాలు ఎక్కడున్నాయని హైకోర్ట్ ప్రశ్నించింది. టీడీపీ అధినేత చంద్రబాబుపై అక్రమంగా కేసు పెట్టారని ప్రజలు సైతం విశ్వసించారు. సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం వస్తుందని నమ్మిన కొంతమంది పోలీస్ అధికారుల్లో ఎగ్జిట్ పోల్ ఫలితాలతో ఆందోళన పెరిగినట్టుగా తెలుస్తోంది. వెంటనే ముందుగా సిట్ కార్యాలయంపై కొంతమంది అధికారులు దృష్టి పెట్టారు. రాజధాని, ఇసుక, మద్యం, స్కిల్ కేసుల ఫైళ్లలోని కొన్ని పేపర్లు మాయం చేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరికొన్ని పత్రాలు తీసుకువెళ్లేందుకు ప్రయత్నం చేశారు. సమాచారాన్ని టీడీపీ అగ్రనేతలకు కొంతమంది పోలీస్ అధికారులు చేరవేశారు. దీంతో వెంటనే సిట్ కార్యాలయానికి తాళం వేసి ఉన్నతాధికారులు పోలీస్ కాపలా పెట్టారు. సిట్‌తో పాటు ఇతర బాధ్యతల నుంచి వెంటనే కొల్లి రఘురామిరెడ్డిని ఉన్నతాధికారులు తప్పించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోనే స్కిల్ కేస్‌లో హెరిటేజ్ పత్రాలను సిట్ అధికారులు తగులబెట్టారు. అప్పట్లోనే గవర్నర్‌కు టీడీపీ ఫిర్యాదు చేసింది. ఏపీ ఫైబర్‌నెట్ కార్యాలయంలో నిన్న ఫైల్స్ గల్లంతు అని ప్రచారం జరిగింది.


## పేరు మార్పు ప్రకటన

నాపేరు అబ్దుల్ అజీస్ S/O షేక్ అబ్దుల్లా గా చలామణి అవుతుంది. ఆధార్ కార్డులో అబ్దుల్ అజీజ్ గా నమోదు అయింది. ఇకపై నన్ను అబ్దుల్ అజీజ్ గా పిలువ వలసినదిగా కోరుతున్నాను. ఆ మేరకు పేరు మార్చుకోనడమైనది.

ఇట్లు
**అబ్దుల్ అజీజ్**
S/O షేక్ అబ్దుల్లా, దేశాయిపేట
2-354, విటిసి, మచిలీపట్నం.
సెల్ : 9966200632

## వార్తాప్రభ - పంచాంగం

**శనివారము 8-6-2024**

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**శనివారము, జూన్ 8, 2024**

**రాహుకాలం** - 08:58 నుండి 10:37 వరకు

**యమగండం** - 13:54 నుండి 15:33 వరకు

**అమృత ఘడియలు** - 09:42 నుండి 11:18 వరకు

**దుర్ముహూర్తం** - 05:32 నుండి 07:16 వరకు

**తిథి** - విదియ 15:56 వరకు

**నక్షత్రం** - ఆరుద్ర 19:42 వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు గజలక్ష్మీ యోగం ప్రభావంతో సింహం, తులాతో సహా ఈ 5 రాశులకు ఆకస్మిక ధనలాభం కలగనుంది. మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు చాలా సంతోషకరంగా ఉంటుంది. కుటుంబ సభ్యులకు పదోన్నతి లభించడం వల్ల కుటుంబంలో ఈరోజు సంతోషకరమైన వాతావరణం ఉంటుంది. మీ తెలివితేటలు, విచక్షణతో నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రజలను ఆశ్చర్యపరచొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు గజలక్ష్మీ రాజయోగం ప్రభావం వల్ల అనేక రంగాల్లో శుభ ఫలితాలొస్తాయి. మీరు కొన్ని విలాసవంతమైన వస్తువులను కూడా కొనుగోలు చేయొచ్చు. మీ ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా ఆలోచనాత్మకంగా ముందుకు సాగాలి. ఉద్యోగులు కార్యాలయంలో శుభ ఫలితాలను పొందుతారు. మీ పనితో అధికారులను ఆకట్టుకుంటారు. దీంతో మీరు ఒత్తిడి లేకుండా ఉంటారు. మీ పిల్లల కెరీర్ గురించి మీరు కొంచెం ఆందోళన చెందితే, ఆ చింత కూడా దూరమవుతుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. సమాజంలో మీకు గౌరవం పెరుగుతుంది. ఈరోజు లక్ష్మీదేవి అనుగ్రహం కూడా లభిస్తుంది. మీ ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. మీ జీవిత భాగస్వామితో విభేదాలుంటే, అవి ఈరోజు పరిష్కరించబడతాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా బాధ్యతాయుతంగా ఉండాలి. మీ ప్రతిభ మెరుగుపడుతుంది. కుటుంబ సభ్యుడు కూడా మీకు కొత్త పని చేయమని సలహా ఇవ్వొచ్చు. మీ తప్పులను పునరావృతం చేయవలసిన అవసరం లేదు. మీరు ఏదైనా ఆస్తితో జాగ్రత్తగా వ్యవహరించాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** రాశి వారికి ఈరోజు గజలక్ష్మీ యోగం ప్రభావం కారణంగా శుభ ఫలితాలొస్తాయి. మీ ఆదాయం పెరిగే అవకాశం ఉంది. ఆరోగ్య పరంగా కొంత ఇబ్బంది ఉంటుంది. వ్యాపారులు భారీగా ఆర్థిక లాభాలను పొందొచ్చు. మీ పిల్లల భవిష్యత్తుకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవచ్చు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు చాలా విషయాల్లో అదృష్టం కలిసొస్తుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాలుపంచుకునే అవకాశం ఉంటుంది. రాజకీయ రంగంలో పని చేసే వ్యక్తులు ఈరోజు పెద్ద పదవిని పొందుతారు. మీ నాయకత్వ సామర్థ్యాలు పెరిగేకొద్దీ మీరు సంతోషంగా ఉంటారు.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఆరోగ్య పరంగా కొంత ఇబ్బంది పడతారు. మీరు కొన్ని ముఖ్యమైన చర్చల్లో కూడా పాల్గొనాల్సి ఉంటుంది. మీ పాత స్నేహితుడు చాలా కాలం తర్వాత మిమ్మల్ని కలవడానికి రావొచ్చు. మీరు వ్యాపారంలో చిన్న లాభాల కోసం అవకాశాలను పొందడం కొనసాగిస్తారు.

**మకర రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు పరస్పర సహకారం పొందుతారు . మీరు భాగస్వామ్యంతో పని చేయడం మంచిది. మీ కుటుంబంలో కొత్త అతిథి రాకతో మీ ఆనందానికి అవధులు ఉండవు. మీ స్నేహితులు, సహోద్యోగులపై నమ్మకాన్ని కొనసాగించాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు లావాదేవీలలో జాగ్రత్తగా ఉండాలి. మీరు తొందరపాటుతో వ్యవహరిస్తే, మీరు భారీ నష్టాన్ని చవిచూడొచ్చు. మీరు కార్యాలయంలో కొన్ని సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. వాటికి మీరు భయపడకూడదు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా శక్తివంతంగా ఉంటారు. మీరు ఆ శక్తిని సరైన పనుల్లో ఉపయోగిస్తే మంచిది. మీ మనస్సులో సంతోషంగా ఉంటారు. ఈ కారణంగా మీరు ప్రతి పనిని చేయడానికి, ముఖ్యమైన విషయాలలో ముందుకు సాగడానికి సిద్ధంగా ఉంటారు. విద్యార్థులు చదువులో కొన్ని సమస్యలను ఎదుర్కొంటే వారికి ఈరోజు ఉపశమనం లభిస్తుంది.

# ఎన్నికల ప్రధానాధికారికి అభినందనలు తెలిపిన ఏపి జెఏసి అమరావతి నాయకులు.



**అమరావతి, జూన్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీన కు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ శుక్రవారం అభినందనలు తెలియజేసింది. ఆంధ్రప్రదేశ్ లో మే 13 న జరిగిన సార్వత్రిక ఎన్నికలను విజయవంతంగా జరిగేందుకు విశేషంగా కృషిచేసి, భారత దేశంలోకెల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చరిత్ర సృష్టిస్తూ షుమారు 82% పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకోవడం , అలాగే ప్రధానంగా పోస్టల్ బ్యాలెట్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్నడూ లేనంతగా 5 లక్షల 30వేల ఓట్లు వేసేందుకు అవకాశం కల్పించినందుకులి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్ కుమార్ మీనా ని మరియు అడిషనల్ సిఇఓ యం.యన్.హరీంధ్రప్రసాధ్ లను ఏపి రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ మరియు ఏపిజేఏసి అమరావతి పక్షాన స్టేట్ స్టేట్ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు మరియు ఏపి రెవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.రమేష్ కుమార్ ఆద్వర్యంలో సచివాలయంలో కలసి వారిని సత్కరించి అభినందనలు తెలియజేస్తూ ప్రకటన విడుదల చేశారు. అంతే కాకుండా పోస్టల్ బ్యాలేట్ ఓట్లు అధికసంఖ్యలో నమోదు చేసుకోవడాని ఉద్యోగులందరికీ స్వేచ్చను ఇచ్చేవిదంగా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడమే కాకుండా, ఉద్యోగులు ఓట్లు చెల్లకుండా చేయాలని కుట్రలు జరిగినప్పటికీ ఉద్యోగుల ఓటు హక్కుకు భంగం కలుగకుండా న్యాయం జరిగేలా ఆదేశాలు ఇవ్వడమే కాకుండా న్యాయస్థానాల్లో కూడా ఉద్యోగుల పక్షాణ ఉండి పోస్టల్ బ్యాలెట్లుకు న్యాయం జేసినందుకు ఈ సందర్భంగా ఏపీ జేఏసీ అమరావతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. అలాగే ఇంత పెద్ద ఎన్నికల వ్యవస్థలో రాష్ట్రంలో ఎక్కడా కూడా ఒక్క రీ పోల్ కూడా జరుగకుండా విజయవంతంగా ఎన్నికలు నిర్వహించినందుకు రాష్ట్రంలోఅన్ని జిల్లాల కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ అమరావతి పక్షాన ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసారు.

# చిన్నతనం నుంచే విద్యార్థులు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

● **శారదా కాలేజీ ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్**

**విజయవాడ, జూన్ 7 (వార్తాప్రభ) :** చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురం నందు గత 21 రోజులనుండి జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి .ఈ కార్యక్రమానికి శారదా కాలేజ్ ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొనడమైనది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన పోటీ తత్వాన్ని చిన్నతనం నుంచే విద్యార్థులు అలవర్చుకోవాలని పోటీ తత్వాన్ని పెంపొందిచు కోవడానికి గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లల ఆశక్తిని గమనించి దానికి అనుగుణంగా విద్యా బోధన చేయించాలని అన్నారు.గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విజ్ఞాన భాండాగారాలలైన గ్రంథాలయాలను తమ ఖాళీ సమయంలో ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకొని అత్యున్నత స్థానాలు అధిరోహించారని తెలియ జేశారు. సమ్మర్ క్యాంప్ శిక్షణా తరగతులలో విద్యార్థులకు ఉచితంగా వివిధ అంశములలో శిక్షణ అందించిన రిసోర్స్ పర్సన్స్ ను అభినందించారు. క్లాసికల్ డాన్స్ పోటీలో అందరిని అలరించి, డాన్స్ పోటీలో ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నారి శ్రీతన్విని అభినందించి ధన్యవాదములు తెలిపారు. తదుపరి వివిధ పోటీలలో, వ్యాస రచన, నీతి కథలు, చిత్ర లేఖనం, జాతీయ గీతాలు, తెలుగు పద్యాలు, శ్లోకాలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్, మాథమెటిక్స్, సోషల్, మరియు చెస్, క్యారమ్స్, చైర్స్ గేమ్ తదితర ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు మరియు ప్రశంశా పత్రాలు అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ టి. సుబ్బన్న, రిటైర్డ్ ఉద్యోగి కె. కనకదుర్గ దేవి, సోషల్ వర్కర్ అన్న పూర్ణ, శ్రీ ఆర్. శ్రీనివాసులు, విద్యావేత్త వినోద్ కుమార్ గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్, సిబ్బంది విద్యార్థులు, పేరెంట్స్, పాల్గొనడమైనది.గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసినది.



# మహోన్నత మైన వ్యక్తి మనోహర్ :మల్లాడి రాజేంద్ర ప్రసాద్



**కాకినాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** మహోన్నత మైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు నాదెండ్ల మనోహర్ అని అటువంటి నాయకుడికి పట్టం కట్టడం చాలా సంతోషంగా ఉందని జనసేన పార్టీ కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల కమిటీ సభ్యులు మల్లాడి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి శాసనసభ్యునిగా అత్యధిక మెజారిటీతో విజయం నాదెండ్ల మనోహర్ ను, డా.మల్లాడి రాజేంద్రప్రసాద్ తన అనుచరులతో కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాదెండ్ల మనోహర్ తో 20 ఏళ్లుగా అనుబంధం ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని, తనను ఒక సోదరునిగా భావిస్తూ తన పట్ల ఎంతో ప్రేమ,అభిమానం చూపిస్తున్న మనోహర్ కి జీవితాంతం రుణపడి ఉంటానని మల్లాడి తెలిపారు.ఆయను అత్యధిక మెజారిటీతో గెలిపించిన తెనాలి నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం,బిజెపి పెద్దలకు నాయకులకు,మహిళలకు, కార్యకర్తలకు పాదాభి వందనం చేస్తున్నట్లు మల్లాడి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగాని బాల మహేశ్వరరావు,వీరెల్లి ఏసు,గండి సుబ్బరాజు,ధోని చిట్టిబాబు,బొమ్మిడి తాతారావు, పాలెపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బాల, బాలికల గుర్తింపు సర్వే



**విస్సన్నపేట,జూన్ 7 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో దివ్యాంగ బాలబాలికల నమోదు కొరకు ఐఈఆర్ పీ లతోప్రత్యేక సర్వే నిర్వహించడం జరుగుతోంది. ఏపీ ప్రభుత్వం ప్రత్యేక అవసరాల పిల్లల కోసం భవిత కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక విద్యను అందించడం జరుగుతుంది. ప్రతి సోమారం భవిత కేంద్రం లో అవసరమైన విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించడం అవసరమైన విద్యార్థులకు మెడికల్ క్యాంపులు నిర్వహించి వారికి కావల్సిన ఉపకరణాలు అందించడం , సంవత్సరానికి ఒకసారి స్కాలర్ షిప్స్ అందిస్తున్నారు. ప్రత్యేక అవసరాల గల బడి ఈడు పిల్లలందరూ భవిత కేంద్రం లేదా స్థానిక పాఠశాలలో నమోదు అవ్వాలని సిబ్బంది తెలియజేసారు. ప్రతి తల్లితండ్రులు దివ్యాంగ బాల బాలికలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి ఉపాధ్యాయులు యం. కృష్ణ ప్రసాద్,డి. రాముడు పాల్గొన్నారు.

# మయూరి శ్యామ్ నేతృత్వంలో అన్నదాన కార్యక్రమం



**గూడూరు,జూన్ 7 (వార్తాప్రభ) :** గూడూరు లో శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు ,విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రొటేరియన్ పి హెచ్ ఫ్ డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతములో గూడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం లోని నిరాశ్రయలకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు నిర్వహించడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ నేను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ గారి దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ , సతీమణి మహేశ్వరి మరియు కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు

# యార్లగడ్డ వెంకట్రావు గెలుపు అనంతరం ముక్కులు తీర్చుకున్న అమృత రావు కుటుంబం



**హనుమాన్ జంక్షన్,జూన్ 7 (వార్తాప్రభ) :** గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అఖండ మేజార్టితో విజయం సాధించటంతో బాపులపాడు మండలం కె. సీతారామపురంకి చెందిన అమృతరావు పెద్దఅవుటపల్లి జోసఫ్ తంబి చర్చిలో కుటుంబసభ్యులతో కలిసి మొక్కలు చెల్లించారు. కె. సీతారామపురం నుంచి పెద్దఅవుటపల్లి చర్చి వరకు కాలినడకతో వెళ్లారు. ఎన్నికలు ముందు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకి అమృతరావు ఇంటికి వచ్చిన సందర్భంగా భారీ మేజార్టితో గెలివాలని మొక్కుకున్నట్లు అయన సమక్షంలోనే తెలిపారు. తాజాగా వెలువడిన ఫలితాల్లో గన్నవరం నియోజకవర్గం నుంచి భారీ మేజార్టితో గెలుపొందడం మా కుటుంబసభ్యులు మొక్కులు తీర్చుకున్నట్లు అమృతరావు తెలిపారు. వచ్చే 5 ఏళ్ల పాటు గన్నవరం నియోజవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేవిధంగా జోసఫ్ తంబి అశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు అమృతరావు కుటుంబసభ్యులు తెలిపారు. కార్యక్రమంలో లక్కపాముల రాజు, మరియమ్మ , లక్కపాముల పుష్పలత, కొడాలి తంబి, కాటాక్షం, జనపరెడ్డి నాగమణి తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే పంతం నానాజీ ని కలిసిన కమిషనర్,అధికారులు



**కాకినాడ రూరల్,జూన్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ శాసనసభ్యునిగా ఎన్నికైన పంతం నానాజీ ని నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు ఇతర అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే ని కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. రూరల్ ఎమ్మెల్యే ని కలిసిన వారిలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు,ఎస్ఈ పి. సత్య కుమారి,కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి హరిదాస్, ఏసీపి నాగశాస్త్రులు స్మార్ట్ సిటీ ఎస్ఈ పి. వెంకటరావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు.

# కూటమికి కాపు సామాజిక వర్గం అండగా నిలిచింది

● **జనసేనాని పవన్ వల్లే కూటమికి భారీ విజయం**

● **ప్రతిపక్షానికి ఒక కాపు ఎమ్మెల్యే కూడా ఇవ్వని వైనం**



**కాకినాడ, జూన్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఉన్న కాపు సామాజిక వర్గీయులు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి అత్యధిక శాతం మంది ఓట్లు వేశారని అందువల్లే భారీ విజయం సాధించినట్లు రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణులు అన్నారు. జనసేనాని పవన్ కాపు సామాజిక వర్గం ఓట్లు కూటమికి వెళ్లేలా చేయించడంలో చాలా సఫలీకృతులయ్యారని వారు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడలోని శుభం కాపు కళ్యాణ మండపంలో రాష్ట్ర కాపు జేఏసీ ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన, బీజేపీ మహాకూటమి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో వాసిరెడ్డి ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, ఆరేటి ప్రకాష్, నల్లా విష్ణులు ప్రసంగించారు. అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కాపు సామాజిక వర్గీయుల పాత్ర మరువలేనని, ఎన్డీఏ కూటమికి మెజారిటీ ఇచ్చి కూటమిని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. అలాగే ప్రతిపక్ష వైసీపీ తరుపున ఎన్నికైన పదకొండు మందిలో ఏ ఒక్క కాపు సామాజిక వర్గానికి చెందిన వారిని ఎమ్మెల్యేగా గెలవనీయకుండా అడ్డుకోవడం పట్ల తామంతా హర్షం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. తామంతా రాష్ట్రంలో జేఏసీ తరపున సుమారు 42 నియోజకవర్గాలలో మహాకూటమి అభ్యర్థుల విజయం కోసం తిరిగామని అందులో 40 స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో కాపు సమస్యలు, అభివృద్ధి, సంక్షేమం, కార్పొరేషన్, రిజర్వేషన్ వంటి అంశాలపై దృష్టి సారించాలని వారు కోరారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీలతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ సభ్యులందరికీ రాష్ట్ర కాపు జేఏసీ తరుపున వారంతా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాపు జేఏసీ నాయకులు బసవా ప్రభాకర రావు, బిఎన్ మూర్తి, రొక్కం సూర్య ప్రకాష్, సంజీవ్ కుమార్, నల్లా పవన్, జానపాముల నాగబాబు, రామదేవు సీతయ్య దొర, అడబాల సత్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు..

# నిరంతర ప్రజా పోరాట యోధుడు మన కొలికపూడి



**విస్సన్నపేట,జూన్ 7 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గ నూతన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు మండల ఆర్యవైశ్య ప్రముఖులు కలిసి విజయవాడ కనకదుర్గమ్మ అందించి అభినందనలు తెలిపారు. ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత సర్వసాధారణంగా ప్రమాణ స్వీకార సమయానికి ముందు విశ్రాంతి తీసుకుంటూ ఉండటం జరుగుతుంది అని విసన్నపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు శివ బాజీ మీడియా సమావేశంలో అన్నారు. అలుపెరగని యోధుడు మన కొలికిపూడి శ్రీనివాసరావు అని ఎండా వాన అంటూ మీనమేషాలు లెక్కించే వ్యక్తి ఆయన కాదని చెప్పారు.శుక్రవారం తిరువూరు నియోజకవర్గంలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకున్న సమయంలో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొలిక పూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైభవ జ్యుయలరీ అధినేత కె.వి నాగేశ్వరరావు విజయ కృష్ణ ఐరన్ యజమాని కంభంపాటి బద్రీనాథ్, శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రశేఖర స్వామి వారి ఆలయ మాజీ చైర్మన్ వై చంద్రశేఖర్ వారి వారి వ్యాపారాలను సైతం పక్కనపెట్టి ఎన్నికలలో టిడిపి పార్టీ గెలుపు కొరకు గడపగడపకు తిరిగి ప్రచారం చేశారన్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అను మోలు శివ బాజీ పాత్ర ఈ ఎన్నికలలో మరపురానిది అన్నారు. తక్కువ బాల్స్ ఉండి ఎక్కువ రన్ లు ఆ టీమ్ కి అవసరమైనప్పుడు సిక్సర్లు అనే ఓట్లు కొట్టి పెట్టే ఉత్తమ బ్యాట్స్మెన్ (మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్) మన బాజీ టిడిపి గెలుపుకు బాగా కష్టపడ్డారని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగు బండి రాఘవేంద్ర కృష్ణ, రంగా చక్రవర్తి గంధం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం చూపు ఆంధ్ర రాష్ట్రం వైపు డా. చప్పిడి



**కాకినాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాకినాడ సిటీ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థి వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ నియోజకవర్గం నుండి కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వహక కార్యదర్శి, పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు వారి ఇంటి వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలంతా ఏకపక్షంగా కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం జరిగిందని ప్రజలలో గత ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకత అలాగే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మీద ప్రజలకు ఉన్న నమ్మకం ఇంతటి ఘన విజయానికి కారణం అని అలాగే గత ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు తిప్పి కొట్టారని కొండబాబు నాయకత్వంలో కాకినాడ సిటీని అభివృద్ధి పదంలో నడిపించాలని, రూరల్ ఎమ్మెల్యే నానాజీ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి చేయడం ఖాయమని అన్నారు రాష్ట్రంలో అత్యధికంగా అసెంబ్లీ స్థానాలతో పాటు అత్యధిక పార్లమెంటు స్థానాలను కూడా కూటమి ప్రభుత్వం కైవసం చేసుకున్న సందర్భంగా కేంద్రంలో మన రాష్ట్రానికి ఎన్నడూ లేనంత ప్రాముఖ్యత సంతరించుకుందని ఇది రాష్ట్రానికి శుభ పరిణామం అని చంద్రబాబు నాయుడు విజనరీ, పవన్ కళ్యాణ్ ముందు చూపే దీనికి ప్రధాన కారణమని వీరి ఇద్దరి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవడం ఖాయమని అన్నారు . వీరితో పాటుగా కరప మండలం యండమూరు జనసేన గ్రామ అధ్యక్షులు గంజా దుర్గాప్రసాద్, యండమూరు గ్రామ వార్డు మెంబర్ మేడిశెట్టి పాండురంగ, సాయి, కొండ తదితరులు పాల్గొన్నారు.



# కక్ష సాధింపు చర్యలు వద్దు

**–ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు సమన్వయం పాటించండి**

**–జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విన్నపం**

**జగ్గంపేట,జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఢిల్లీలో ఎన్డీఏ పక్ష సమావేశాలతో తీరిక లేకుండా గడుపుతున్న మా నాయకుడు చంద్రబాబు సూచనలతో ఈరోజు ఈ సమావేశం ఏర్పాటు చేశామని ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎక్కడ దాడులకు పాల్పడవద్దని తెలియజేశారు. ప్రజలు మనకు తిరుగులేని విజయాన్ని ఇచ్చారని కాబట్టి ఆనందంతో విజయోత్సవాలు జరుపుకొని తప్ప భౌతిక దాడులు, ఆస్తులపై దాడులు చేయవద్దని వారు గత ఐదు సంవత్సరాలుగా చేసిన అరాచకాలకు ఫలితంగానే ప్రజలు ఎంతటి తీర్పునిచ్చారని కాబట్టి ఎన్డీఏ భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం నియోజవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వీరం రెడ్డి కాశిబాబు, జగ్గంపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల రాంబాబు, కిర్లంపూడి మండల తెలుగు రైతు అధ్యక్షులు కాకిలేటి రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి కోర్టులో పరువు నష్టం దావా వేయనున్న ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ..

**హైదరాబాద్: జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తనపై చేసిన అవినీతి ఆరోపణలపై ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ మరికాసేపట్లో నాంపల్లి కోర్టును ఆశ్రయించనున్నారు. తాను 'క్విడ్ ప్రో కో'కు పాల్పడ్డానంటూ గతంలో ప్రభాకర్ చేసిన ఆరోపణలపై దీపాదాస్ మున్షీ పరువునష్టం దావా వేయనున్నారు. ఎన్నికల సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్‌లో టికెట్ల కోసం పలువురు నేతలు ఆమెకు బెంజ్ కార్లు గిఫ్ట్‌గా ఇచ్చారంటూ ప్రభాకర్ చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. దీనిపై దీపాదాస్ మున్షీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఇప్పటికే ఆమె లీగల్ నోటీసులు పంపించారు. ఆరోపణలపై ఆధారాలు చూపించాలని, లేకపోతే రూ.10కోట్ల పరువు నష్టం దావా వేస్తానని దీపాదాస్ మున్షీ హెచ్చరించారు. దీనిపై తాజాగా ఆమె నాంపల్లి కోర్టును ఆశ్రయించనున్నారు. కొన్నేళ్లుగా కాంగ్రెస్ ఇన్‌ఛార్జులపై అవినీతి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. గత ఐదేళ్లలో ఇద్దరు మాజీ ఇన్‌ఛార్జులపైనా ఇలానే ఆరోపణలు రావడంతో అధిష్ఠానం వారిని పక్కన పెట్టింది. ప్రస్తుత ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్.. పదవులు, ఎన్నికల్లో టికెట్లు ఇప్పించేందుకు బెంజ్ కార్లు తీసుకున్నారనే ఆరోపణలు సంచలనంగా మారాయి. దీనిపై ఆమె పరువునష్టం దావా వేసేందుకు నాంపల్లి కోర్టుకు వెళ్లనున్నారు

## చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం ఘడియలకు ముందస్తుగా జైత్రయాత్ర



**విజయవాడ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి సారధ్యంలో రాష్ట్ర చరిత్ర ను సువర్ణాక్షరాతో లిఖించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం శుభ ఘడియలకి ముందస్తు గా స్వాగతం పలుకుతూ శుక్రవారం జైత్రయాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో రానుంది రామరాజ్యమే కావాలని ఏకపక్షంగా తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలుపుతూ సాగిన ఈ విజయోత్సవ ర్యాలీ లో వందలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 42వ డివిజన్లో. తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు సందర్భంగా శివాలయం సెంటర్లో కేక్ కటింగ్ కార్యక్రమం మరియు డివిజన్ మొత్తం ఘనంగా విజయోత్సవ ర్యాలీ ఈ కార్యక్రమంలో 42 డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ 41వ డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ 42వ డివిజన్ సెక్రెటరీ పెద్ది సతీష్ డివిజన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెహమాన్ నజ్జు శివ ప్రకాష్ టిఎన్టియుసి అధ్యక్షులు హనుమంతరావు గజపతి దివాకర్ శా మ్ విజయ సంధ్య భవానిపురం సీనియర్ నాయకులు పిట్టల సాంబశివరావు తదితరులు పాల్గొని విజయోత్సవ వేడుకలు జయప్రదం చేశారు.

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద కు పలు ఆహ్వానాలు, వినతులు



**కుత్బుల్లాపూర్ జూన్ 7 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి పలు శుభకార్యాలు, ఉత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు వారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

# సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కి న్యాయం చేసిన కార్మిక నేత రవిసింగ్...




**కుత్బుల్లాపూర్ జూన్ 7 (వార్తాప్రభ)** : మియాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని "పల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ " ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా సెక్యూరిటీ కార్మికుడు. ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది. సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ కు రావలసిన గత మార్చ్, ఏప్రిల్ రెండు నెలల వేత్తనం ఇవ్వాల్సి ఉండగా పల్కో సెక్యూరిటీ ఆఫీస్, వేత్తనం ఇవ్వకుండా దుర్భాషలాడి ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ ను బెదిరించి పంపించేవాడు. ఆ సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేయాలో అర్థం కాలేని పరిస్థితిలో ఎవరైతే తనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కి జరిగిన అన్యాయం గురించి చెప్పారు, ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ పాల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కు మార్చ్, ఏప్రిల్, రెండు నెలల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కు రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది. ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వమే భవనం నిర్మించి ఇవ్వాలి

**■ సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్**



**కుత్బుల్లాపూర్ జూన్ 7 (వార్తాప్రభ)** : శ్రీభవని శ్రమశక్తి కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని శుక్రవారం భవన నిర్మాణ సంఘం అధ్యక్షుడు బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా నాయకులు బలకోటయ్య ఏఐటీయూసీ జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి ఉ మా మహేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి స్వామి,శ్రీనివాస్,నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్ లు పాల్గొని భవన నిర్మాణ సంఘం కొరకు ఉన్న ఖాళీస్థలంలో భవనం నిర్మించుకోవడానికి అందరు కలిసికట్టుగా పనిచేసి ఉ ద్యమించాలని అలాగైతేనే తమ హక్కులను సాదించుకోగల్గుతామని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండాలని పోరాటం చేసిందే ఏఐటీయూసీ నని ఏఐటీయూసీ ద్వారానే సాదించుకోగలిగామని నేడు అలాగే భవనం కోసం, కార్మికులందరికి ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లాంటి సౌకర్యం, ఇండ్లు లేని వారికి ఇల్లు లేని వారికి ఇండ్ల స్థలం కొరకు రానున్న రోజుల్లో పోరాటం నిర్వహించుకోడానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వాన్ని జిల్లా అధ్యక్షులు నాగప్ప,ఉపాధ్యక్షుడు సాయిలు జిల్లా నాయకత్వానికి అందించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం అధ్యక్షుడు రాములు,బాబు, భవన నిర్మాణ సంఘం నాయకులు రవి,సామెల్,మోహన్ రావు, యూసుఫ్,యాదగిరి,ఆశయ్య,నర్సింహ,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాక్షేత్రంలోనే ఉంటా

**• బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి వేశారు • అందుకే తాను పరాజయం పాలయ్యాను • ఆరు గ్యారంటీలు అమలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం • కాంగ్రెస్ హయాంలోనే అమరవీరులకు గుర్తింపు • వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది • ఉ ద్యమకారులకు తగిన గుర్తింపు • మహిళలకు, నిరుపేదలకు పథకాల వర్తింపు • ఎంపీగా ఓడినా ప్రజల కోసం పనిచేస్తా • పట్నం సునీత మహేందర్ రెడ్డి**

**కూకట్ పల్లి, జూన్ 7 (వార్తాప్రభ):** కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం కి చెందిన పలువురు నాయకులు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సునీత మహేందర్ రెడ్డిని వారి నివాసంలో కలిశారు. కాంగ్రెస్ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి తనకు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పించారని వారికి నేను రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులే వారి ఓట్లు బిజెపికి వేయించారని అందు మూలంగానే తాను పరాజయం పాలయానని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో డిపాజిట్ రాని బిజెపి ఎలా గెలుపొందుతుందని అన్నారు. ఇక బిఆర్ఎస్ శకం ముగిసిపోయిందని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మేలు జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల కుటుంబాలను ఆదుకుంటారని అన్నారు. ఉద్యమంలో పోరాటం చేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీల హామీని నిలబెట్టుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. తాను ఎంపీగా ఓడిపోయినప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటాను.ప్రజల సమస్యల కోసం ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ. ప్రజలకు సేవ చేస్తూ.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు.నిరుపేదలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి, బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. ప్రజాక్షేత్రంలోనే ఉ ంటూ ప్రజలకు సేవ చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో...డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కే రమేష్, రజిత ,జోజమ్మ, అరవింద్ రెడ్డి ,మేకల మైకల్ ,అబ్దుల్ బాకీ, శేఖర్ ఎక్స్ కౌన్సిలర్ ,శైలేష్ యాదవ్, పొడుగు అప్పారావు, ఫణి కుమార్, మాజీ అధ్యక్షుడు రాజేందర్,ఆసిఫ్ ,బాబ్జి కుమార్, బచ్చు మల్లి, రవికుమార్, నితీష్ గౌడ్, లుంగీ రాజు, సంధ్య , సుందరి, లక్ష్మీ అరవింద, సాయి తేజ గౌడ్ పొన్నం, రేణుక, విజయలక్ష్మి ,సుకన్య, తదితరులు పాల్గొన్నారు



# రహదారా ఇది రణరంగమా అనే వార్తాప్రభ కథనానికి స్పందించిన అధికారులు



**తొర్రూర్ జూన్ 7(వార్తా ప్రభ)** తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో అన్నారం వెళ్లే రోడ్డు చౌరస్తాలో పూర్తిగా రోడ్డు డ్యామేజ్ అయి గుంతలు పడడంతో అటు వాహనదారులు ఇటు పాదాచార్లకు ఇబ్బందిగా మారడంతో గత కొద్ది రోజుల క్రితం ఇది రహదారా లేక రణరంగమా అనే అంశంతో వార్తా ప్రభ తెలుగు దినపత్రిక కథానాన్ని ప్రచురించడంతో అధికారులు ఎట్టా కేకలకు స్పందించి శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు, దీని మూలంగా వాహనదారులు పాదాచార్లు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జీవుల మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఒక్కటే మార్గం

**–మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ**



**శేరిలింగంపల్లి,జూన్ 7 (వార్తాప్రభ):** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి నిర్వహిస్తున్న పర్యావరణ వారోత్సవాల పోస్టర్ ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ శుక్రవారం సర్కిల్ కార్యాలయం లో విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవుల మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఒక్కటే మార్గమని అన్నారు. భూమి వాతావరణాన్ని మెరుగు పరిచే మార్గాలను ప్రోత్సహించాల్సిన అవసరమున్నదని అన్నారు. సమాజములో ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని వంశీకృష్ణ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి చైర్మన్,సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ మాట్లాడుతూ మానవునికి ఈ ప్రకృతికి విడదీయరాని అనుబంధం ఉన్నదని పర్యావరణ పరిరక్షణకు అవసరమైన తమవంతు కృషి చేస్తూ,సుస్థిర అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఉద్దేశం తో ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ప్రతినిధులు పి.అశోక్,షేక్ బాజీ,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ స్కూల్స్ కాలేజీల అడ్మిషన్ల కోసం అవగాహన కార్యక్రమం

**జవహర్ నగర్,జూన్,07,( వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజ్ మేడ్చల్ బాయ్స్ అండ్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ అడ్మిషన్స్ కోసం అన్ని మసీదుల దగ్గర క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగింది. గత ప్రభుత్వం తెలంగాణలోని ముస్లిం మైనార్టీ పిల్లల భవిష్యత్తు కోసం గత ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ లు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా మన మేడ్చల్ నియోజకవర్గం లో బాలుర కోసం బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ జగన్ గూడా,లో బాలికల కోసం గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ రాంపల్లి ఎక్స్ రోడ్, దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా ఆ స్కూల్ అండ్ కాలేజ్ సిబ్బంది జవహర్ నగర్ లో అడ్మిషన్స్ కోసం రావడం జరిగింది. కావున తమ తమ పిల్లలను ఐదవ తరగతి నుండి మొదలుకొని ఇంటర్ వరకు ఉచితంగా విద్యను నేర్పిస్తారు. మరియు ఉచిత హాస్టల్ సౌకర్యం, విద్యార్థి విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లు అన్ని తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో మన పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది. కావున జవహర్ నగర్ లోని ప్రతి ముస్లిం మైనార్టీ సోదరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జవహర్ నగర్ ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో సాదిక్, రఫీక్, మతిన్ హైమత్ పాష, శంశొద్దీన్, ఇమామ్, ఫైసల్, మరియు ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు



**విజయవాడ :జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గాంధీ నగర్ ప్రెస్ క్లబ్ లో సమతా సైనిక్ దళ్ అధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరావు కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు మాజీబీసైనికుడు మాట్లాడుతూ దేశం మెత్తం ఆంధ్రప్రదేశ్ ని చూసేలా, ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజలు అందరూ గౌరవం చెప్పుకునే విధంగా గొప్ప విజయాన్ని సాధించిన విజన్ రి లీడర్ నారా చంద్రబాబు కి, జననేత, జనసేన అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కి ఎస్.ఎస్.డి. టీమ్ తరుపున హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గత 5 సంవత్సరాల లో జగన్ ప్రభుత్వం లో ఎస్. సి .ల పైన దాడులు, తప్పుడు కేసులు పెట్టిన వారిపైన సమగ్ర విచారణ జరిపి , చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి. కొత్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ పార్టీ నాయకులు అక్రమ మైనింగ్ పైన, ఆర్థిక దోపిడీ పైన అవినీతి పైన సి.బి.ఐ.విచారణ జరిపించాలి అని డిమాండ్ చేశారు. నారా చంద్రబాబుకి ,పవన్ కళ్యాణ్ ఎస్.ఎస్.డి.కి పూర్తి సహకారం అందిస్తాము అని తెలిపేరు .రాష్ట్రం , దేశ బౌషత్ ఇప్పుడు బాబుగారి చేతులోనే ఉండటం వలన ఎస్సీ ఎస్టీ బి. సి .మైనారిటీ లకు బాబు గారు పూర్తి మద్దతుగా ఉంటారు అని మేము పూర్తిగా నమ్ముతున్నాము. అధికారం లోకి వచ్చిన తరువాత ఎస్. సి .27 పథకాలను తిరిగి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు..ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి.సురేంద్ర బాబు,రాష్ట్ర కార్యదర్శి యర్రం సుధీర్ కుమార్ మరియు సనతా సైనికులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఐ ప్యాక్ జగన్ ని మోసం చేసిందా ?

ఐప్యాక్ గత రెండు ఎన్నికల్లోనూ జగన్ కి పనిచేసింది. 2019లో ఐ ప్యాక్ ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే ఆధ్వర్యంలో పనిచేసింది. రిజల్ట్ బ్రహ్మాండంగా వచ్చింది. ఈసారి ఆయన శిష్య బృందం నేతృత్వంలో పనిచేసింది. దాంతో కనీ వినీ ఎరుగని తీరులో పిడుగు లాంటి రిజల్ట్ వచ్చింది. ఎక్కడ 151 సీట్లు మరెక్కడ 11 సీట్లు. వైసీపీ వైభోగం నుంచి పాతాళానికి దిగజారిపోయింది. మరి ఇంతలా ప్రజా వ్యతిరేకత ఉంటే వైసీపీ నియమించుకున్న ఐ ప్యాక్ టీం ఏమి చేస్తోంది అన్న ప్రశ్న తప్పకుండా వస్తుంది. తమను పెట్టుకున్న వైసీపీకి ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని అందించి అలెర్ట్ చేయాల్సిన బాధ్యత ఐ ప్యాక్ కి ఉంది కదా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. గ్రౌండ్ లెవెల్ రియాల్టీస్ తెలియాలనే కదా ఐ ప్యాక్ టీం ని పెట్టుకున్నది. మరి ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో జనాల్లో అసంతృప్తి ఏ రేంజిలో ఉందో ఐ ప్యాక్ వైసీపీ అధినేత జగన్ కి చెప్పకుండా దాచింది అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అంతే కాదు వాలంటీర్లతోనే మొత్తం పని అవుతుందని చెప్పింది ఎవరు అన్న దాని మీద కూడా చర్చ సాగుతోంది. ఐ ప్యాక్ సలహా మీదనే వాలంటీర్లను రాజకీయంగా వాడుకోవాలని వైసీపీ అధినాయకత్వం నిర్ణయించింది అని అంటున్నారు. అలా కాదు పార్టీ చెబితేనే అలా వాలంటీర్లు రాజకీయంగా కూడా వేలూ కాలూ పెట్టారు అని కూడా ఐ ప్యాక్ వైపు నుంచి వాదన వినిపిస్తోంది. ఎవరు చెప్పడం అన్నది కాదు కానీ వాలంటీర్ల వల్లనే మొత్తం వైసీపీ కుప్పకూలింది అని అంటున్నారు. ఏకంగా పార్టీతో జనాలకు కనెక్షన్ కట్ అయింది అని అంటున్నారు. అంతా బాగుంది అన్న మూడ్ తోనే పార్టీ ముందుకు పోయిందని ఎవరు ఎవరికీ బాధ్యులు లేని విధానంతో ఒక రకమైన గందరగోళం అయోమయంతోనే అంతా సాగిందని అంటున్నారు. అది కాస్తా చివరికి వైసీపీ భారీ ఓటమికి దోహదపడింది అని అంటున్నారు. దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా ఎమ్మెల్యేలకు క్యాడర్ తో కనెక్షన్ లేదు. క్యాడర్ కి జనంతో కనెక్షన్ లేదు. ఇక ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రితో ఏ మాత్రం కనెక్షన్ లేదు ఇలా వైసీపీ దారం తెగిన గాలిపటం లా అయిదేళ్ల కాలం గడిపిందని అంటున్నారు. అధికారం ఉంది కాబట్టి అంతా ఓకే అనుకున్నా ఇపుడే అసలైన పరిస్థితులు తెలుస్తుంది అని అంటున్నారు. టోటల్ గా చెప్పాలీ అంటే హై కమాండ్ కి క్యాడర్ కి మధ్య ఉండాల్సిన అందమైన బంధం ఒక వంతెన లాంటి సంబంధం పూర్తిగా తెగిపోయాయి. హై కమాండ్ అని పేరు చెప్పుకుంటూ కొందరు పెద్దలు చేస్తున్న పెద్దరికం పెత్తనం ఇంకా అలాగే కొనసాగితే మాత్రం వైసీపీ జీవితంలో అధికారంలోకి రాదు అని కూడా వైసీపీ హితైషులే తేల్చేస్తున్న వైనం కనిపిస్తోంది. ఇక ప్రశాంత్ కిశోర్ వైసీపీ ఓటమి పాలు అవుతుంది అని ఒకటికి పదిసార్లు అంత ధీమాగా ఎలా చెప్పగలిగారు అన్నది కూడా వైసీపీ పెద్దలు ఎక్కడా ఏ సమయంలోనూ కనిపెట్టలేకపోయారు అని అంటున్నారు. కనీసం అది నిజమా కాదా అని చెక్ చేసుకునే సీన్ కూడా లేకుండా పోయింది అని అంటున్నారు. పైగా పీకేని పట్టుకుని వైసీపీ నేతలు దారుణంగా విమర్శించడానికి కాలం వెచ్చించారు తప్ప పీకే చెప్పేది నిజమేనా అలా అయితే ఏమి చేయాలి అన్నది కూడా కనీస మాత్రంగా అయినా ఆలోచించలేక పోయారు అని అంటున్నారు. నిజానికి పీకేకి ఐ ప్యాక్ టీం లోని కీలక వ్యక్తులతో మంచి రిలేషన్స్ ఉన్నాయి. వైసీపీకి జగన్ కి చెప్పకుండా దాచిన ఘోర ఓటమి సమాచారాన్ని పీకేకి వారు చాలా ముందుగానే చెప్పేసారు అని అంటున్నారు. ఆ ఆధారాలతోనే పీకే మీడియా ముందుకు వచ్చి మాట్లాడేవారు అని గుర్తు చేసుకుంటున్నారు. అలా పీకే నుంచి జగన్ ఓటమి ఖాయం అని చెప్పిన తరువాతనే జగన్ పూర్తిగా వీక్ అయ్యారని అంటున్నారు. వైసీపీ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చెప్పింది నూరుపాళ్ళు నిజం అని అంటున్నారు. జగన్ కి ఏమీ చెప్పకుండా ఏమీ తెలియనీయకుండా పూర్తిగా మబ్బుల్లో ఉంచేశారు అని అంటున్నారు. ఇక జగన్ కి పార్టీ జనాలకు ఎమ్మెల్యేలకు మధ్య ఒక అగాధం ఏర్పడింది అని తెలిసింది అంటున్నారు. జగన్ వద్దకు ఎవరు వెళ్ళినా ఫలనా ఆఫీసర్ ని కలువు అని చెప్పడం ద్వారా మొత్తం అధికార యంత్రాంగం అంతా జగన్ పరోక్షంలో సాగింది. ఆయనకు కీలక సమాచారం అటు పార్టీకి సంబంధించింది ఏదీ తెలియనీయలేదు అని అంటున్నారు. మొత్తానికి ఈ భారీ ఓటమితో వైసీపీ ఏ విధంగా అయిదేళ్ళూ నీటి బుడగ లాంటి వ్యవస్థతో నడిచింది అన్నది కళ్లకు కట్టినట్లుగా అందరికీ అర్థం అవుతోందిట. మరి అందరికీతెలిసింది జగన్ కి తెలిస్తేనే పార్టీకి భవిష్యత్తు అని అంటున్నారు వైసీపీని ఈ రోజు నుంచి గ్రౌండ్ లెవెల్ నుంచి బలోపేతం చేసుకుని రావాలి. అందరికీ మళ్ళీ కనెక్షన్ ఉండేలా చూసుకోవాలి. నమ్మకం తప్పిన పార్టీ క్యాడర్ ని దారికి తేవాలి. ఇది కష్టమైతే కావచ్చు కానీ అసాధ్యం మాత్రం కాదు. అందువల్ల పార్టీ ఇప్పటికైనా ఆవిధంగా పనిచేస్తుందా అన్నది చూడాల్సి ఉంది.

## ఏపీకి మంచి రోజులు వచ్చినట్టేనా

**గుంటూరు, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలోలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అతిపెద్ద విజయాన్ని తెలుగుదేశం పార్టీ ఖాతాలో వేసుకుంది. ఇదే సమయంలో కేంద్రంలోనూ కీలకంగా మారిపోయింది. ఎన్డీయే కూటమిలో రెండో అతిపెద్ద పార్టీగా టీడీపీ అవతరించింది. 16 ఎంపీ స్థానాలతో బలమైన శక్తిగా మారింది. దీంతో కేంద్రంలో మళ్లీ చంద్రబాబు పావులు కదిపే సువర్ణ అవకాశం లభించిందన్న విశ్లేషణలు జోరుగా వినిపిస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయి. గతంలో ఉన్న జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం?. పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పెద్దగా పరిష్కరం కాలేదు. అయితే ప్రస్తుతం మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో?.. చంద్రబాబు కేంద్రంలో అత్యంత కీలంగా మారారు. బీజేపీకి పూర్తిస్థాయి మెజార్టీ రాకపోగా? భాగస్వామ్యపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందులో నితీశ్ కుమార్, చంద్రబాబు కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు?. ఏపీకి సంబంధించి పలు ముఖ్య అంశాలపై దృష్టిసారించి?. త్వరితగతిన కేంద్రం నుంచి పరిష్కారం రాబట్టే అవకాశం కనిపిస్తోంది. ఇందులో కొన్ని అంశాలను చూస్తే?2014 జూన్ నుంచి మూడేళ్లపాటు తెలంగాణ రాష్ట్రానికి ఏపీ జెన్కో విద్యుత్ సరఫరా చేసింది. దీనికి సంబంధించిన రూ. 7,230 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వెంటనే చెల్లించేలా కేంద్రం తరపున తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోవచ్చే అవకాశం చంద్రబాబుకు ఉంటుంది. పోలవరం ప్రాజెక్ట్ కు రావాల్సిన నిధుల విషయంలో త్వరితగతని అడుగులుపడే అవకాశం ఉంటుంది. ఈ విషయంలో ఏపీ శాఖల వద్ద ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయో?. ఆయా శాఖలతో మాట్లాడి పనులను మరింత స్పీడ్ చేసే ఛాన్స్ ఉంటుంది. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ప్రత్యేక హోదా సహా మరికొన్ని హామీల అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. అమరావతి పనులు మళ్లీ వేగవంతం కావటంతో కేంద్రం నుంచి నిధులు రాబట్టే అవకాశం ఉంది. కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులతో పాటు తగిన సహాయ సహకారాలపై చర్చించే అవకాశం ఉంటుంది. భోగాపురం, భీమిలి, రుషికొండ, విశాఖపట్నం పోర్టులను కలిపే ఆరు లేన్ల రహదారి పనులు వేగవంతంతో పాటు మరికొన్ని జాతీయ ప్రాజెక్టులపై ఫోకస్ చేసే అవకాశం ఉంటుంది. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు వీలైనంత త్వరగా ఆమోదం తెలిపేలా కేంద్రాన్ని ఒప్పించే అవకాశం ఉంటుంది. ఇవేకాకుండా?. అమరావతి రాజధానితో పాటు ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి ప్రతి అంశంపై కూడా ఏపీలోని చంద్రబాబు సర్కార్ ప్రధానంగా దృష్టిపెట్టే అవకాశం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తాజా పరిణామాలపై స్పందిస్తున్న పలువురు విశ్లేషకులు?. చంద్రబాబు టైమ్ వచ్చిందని వ్యాఖ్యానిస్తున్నారు. ఏపీలోని 175 అసెంబ్లీ సీట్లకు గాను ఎన్డీఏ కూటమి 164 సీట్లలో విజయం సాధించింది.

## ముదిరాజ్ కులాన్ని అన్ని రాజకీయ పార్టీలు విస్మరించాయి

- ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ లో వక్తల ఆవేదన



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ముదిరాజ్ అధ్యక్షులు కొర్నా వెంకటనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో ముదిరాజ్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగాఅఖిలభారత్ కోలి ముదిరాజ్ ఆల్ ఇండియా యూత్ అధ్యక్షులు కేసరి మహేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ముదిరాజులు సుమారుగా 20 లక్షల మంది ఉన్నప్పటికీ మమ్మల్ని గుర్తించని ప్రభుత్వాలు తప్పుల జనగణన వల్ల 3 లక్షల చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్లో 175 నియోజకవర్గాల్లో కూడా ముదిరాజులును గుర్తించిని దాఖలాలు లేవు ఒక ఎమ్మెల్యే, లేదా ఒక ఎమ్మెల్సీ కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. ముదిరాజులని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సట్ట సభల్లో నామినేట్ పదవుల్లో గుర్తించవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ముదిరాజుల అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు బీసీ డీ నుంచి . బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజులకుకులవృత్తి కలిగించాలని మరియుఉద్యోగ రంగాల్లో వెనకబడి ఉన్నటువంటి ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .ముదిరాజ్ మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు మాట్లాడు ఏ పార్టీ వచ్చిన ముదిరాజులు కులస్తులకు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఓటు బ్యాంకు ఏ పార్టీలోనైనా పార్టీ జండాలకే పరిమితం చేస్తున్నారు కానీ పదవుల విషయం వచ్చేటప్పటికి అన్యాయం జరగట్లేదని ఈ విధానం అవలంబిస్తున్నటువంటి విధానం మార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్రఅధ్యక్షులు కొర్రన నారాయణ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి సాంబశివరావు ముదిరాజ్ రాజు ముదిరాజ్ పరసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చిన్నారి ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ తోకల రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## గతంలో అక్రమంగా పదోన్నతులు ఇచ్చిన డిఇఓ, డివైఇఓ వాటిని రివ్యూ చేయాలి

- ప్రస్తుతం ప్రకటించిన.డి.ఈ.ఓ పదోన్నతుల జాబితా అస్తవ్యస్తం
- నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గతంలో అక్రమంగా పదోన్నతులు ఇచ్చిన డిఇఓ, డివైఇఓ ప్రక్రియను రివ్యూ చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాస రావు లు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రకటించిన డిఇఓ పదోన్నతుల జాబితా అస్తవ్యస్తం అని తెలిపారు. సర్వీస్ రూల్స్ తేలకుండా ఏ విధంగా పదోన్నతులు చేపడతారని ప్రశ్నించారు. రాజ్యాంగ ఉల్లంఘనకు, చట్ట ఉల్లంఘనకు, న్యాయ ఉల్లంఘనకు గత 30 సంవత్సరాలుగా పాల్పడుతూ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు అన్యాయం చేస్తున్నారని చెప్పారు. ధర్మాసనం చెప్పిన విధంగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పదోన్నతులు కల్పించాలని స్పష్టం చేసినప్పటికీ ఇప్పటివరకు ఆ విధమైన ప్రయత్నం జరగలేదని స్పష్టం చేశారు. కేవలం బోధనేతర ఉద్యోగులకు మాత్రమే పదోన్నతులు కల్పిస్తూ వస్తున్నారని ,9 పాయింట్ సైకిల్ ను ఆది నుంచి తుంగలో తొక్కారని విమర్శించారు. బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించుటకై ఉమ్మడి సర్వీసు రూల్స్ రాకుండా బోధనేతర సిబ్బంది అడ్డుకుంటున్నారని దుయ్యపట్టారు. ధర్మాసనం ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడం న్యాయ ఉల్లంఘన కాదా అంటూ ప్రశ్నించారు. ఇప్పటివరకు ఎక్కడ చూసినా డివైఇఒ'లు, డిఇఒ'లు బోధనేతర సిబ్బంది ఉన్నారని విశదీకరించారు. గత 30 సంవత్సరాలు ఇదే కొనసాగుతున్నప్పుడు, బోధ నేతర సిబ్బందికి పదోన్నతి కల్పిస్తూ, బోధనా రంగంలోని హెచ్ఎం లకు, ఎంఈఓ లకు ద్రోహం చేశారని దుయ్యబట్టారు. గతాన్ని ఒకసారి పునః పరిశీలిస్తే 9 పాయింట్ సైకిల్ రోస్టర్ లో వాళ్ల వాటా ఎప్పుడో ముగిసింది అని ఇప్పుడు వాళ్లకు పదోన్నతులు ఎలా కల్పిస్తారని, ఒకపక్క రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ , న్యాయ ఉల్లంఘనకు పాల్పడుతూ , సర్వీసు రూల్స్ లేనప్పుడు 30 సంవత్సరాలుగా కోర్టు తీర్పులోబడి అనే పదాన్ని ఉపయోగిస్తూ ఎన్నిసార్లు ఈ విధంగా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను మోసగిస్తారని నిలదీశారు. గతంలో జరిగిన డీ.ఈ.ఓ ,డి.వై.ఇ.ఓ పదోన్నతులు రివ్యూ చేయాలని, బోధ నేతర సిబ్బంది కోట ముగిసిందని చెబుతూ జిల్లా పరిషత్ ఎంఈఓ లకు, హెచ్ఎం లకు పదోన్నతుల ద్వారా డివైఇఒ, డిఇఒ పదోన్నతులు కల్పించాలని కోరారు. డీఈవో పదోన్నతుల విషయంలో ఇటు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు అటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారులకు తిలోదకాలు ఇచ్చే విధంగా రాష్ట్ర విద్యాశాఖ చర్యలు తీసుకోవడం శోచనీయం గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా విద్యాశాఖ అధికారుల నియామకం చేపట్టేటువంటి విషయంలో ఏదైతే తొమ్మిది పాయింట్లు ఫార్ములా ఉందో అటువంటి విషయాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా విద్యాశాఖ అధికారుల కార్యాలయం దగ్గర నుంచి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేసేటువంటి అసిస్టెంట్ డైరెక్టర్లను నేరుగా ఏ అర్హతలు చూడకుండా తొమ్మిది పాయింట్లు ఫార్ములాను పూర్తిగా నిర్లక్ష్యం చేసి పదోన్నతులు ఇవ్వడం అనే విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం ఈ విషయంలో అనేకమార్లు కోర్టు జోక్యం చేసుకొని ఎన్ని మొట్టికాయలు వేసిన మా పంతా మారదు మేము ఇంతే అనేటువంటి స్వభావంతో రాష్ట్ర విద్యాశాఖ ముందడుగు వేస్తున్నట్టుగా కనిపిస్తూ ఉందన్నారు కనుక ఎక్కడైతే పదోన్నతుల జాబితా ప్రకటించి ఉందో అటువంటి జాబితాను తొలగించి పూర్తిస్థాయి జాబితా రూపొందించి అందరికీ సమన్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాట్లు వారు తెలిపారు.

## నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిద్దాం

- జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు.



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి )** నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి జిల్లాకు మరింత వన్నె తెచ్చేందుకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. ఏపీఎన్జీవో అసోసియేషన్ నగర శాఖలో ఖాళీ అయిన పదవులకు కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నిక కాబడిన నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, సహ అధ్యక్షులు బి. రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, కోశాధికారి డిఎస్ ఎన్ శ్రీనివాస్ లు సంఘ నాయకులతో కలిసి శుక్రవారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్. ఢిల్లీరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులని అభినందించి అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల నిర్వహించిన సాధారణ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల సహకారం ఎంతో ఉందన్నారు. ఎన్నికల అనంతరం ఏర్పడనున్న నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు ఉద్యోగులు బాధ్యతయుతమైన పారదర్శకతతో కూడిన సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసి జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా మాజీ కార్యదర్శి ఎండి. ఇక్బాల్, సహ అధ్యక్షులు పీవి రమేష్, కోశాధికారి బి. సతీష్ కుమార్, నగర శాఖ కార్యదర్శి వివి. ప్రసాద్, ఉపాధ్యక్షులు బి. మధుసూధనరావు, మహిళా కార్యవర్గ సభ్యులు కె. శివలీల, బి. విజయశ్రీ, ఎండి. ఖాసీం సాహెబ్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కాగితను కలిసిన నాలుగో వార్డు టిడిపి కార్యకర్తలు



**పెడన జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ను శుక్రవారం నాడు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. పెడన పట్టణం లోని నాలుగో వార్డుకు చెందిన కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి కృష్ణ ప్రసాద్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అబ్దుల్ ఖయ్యూం హన్ను ఆధ్వర్యంలో కార్యకర్తలు కృష్ణ ప్రసాద్ ను కలిశారు. ఈ సందర్భంగా హన్ను మాట్లాడుతూ పెడన పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరగా కాగిత అందుకు సానుకూలంగా స్పందించారు.

## అత్యంత అరుదైన మెదడుకు సంబంధించిన వ్యాధి బాధిత బాలునికి ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మెదడుకు సంబంధించిన అరుదైన వ్యాధితో బాధపడుతున్న బాలునికి వైద్య ఖర్చులు కోసం దీవెన ఫౌండేషన్ వారు శుక్రవారం ఆర్థిక చేయూత అందించారు. గన్నవరం చెందిన బాబు సాయి తేజస్ తండ్రి రోజువారి కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉన్నారు. సహాయం కొరకుదీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించడం జరిగింది ఈరోజు దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరపున 10000/- రూపాయల ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు పటమట హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నారా లోకేష్ తో భేటీ అయిన శ్రీరామ్ శ్రీను



**కనిగిరి జూన్ 7 వార్తా ప్రభ ప్రతినిధి** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ను శుక్రవారం కనిగిరి నియోజకవర్గం ప్రముఖ రియల్టర్ శ్రీరామ్ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో యువగళం పాదయాత్ర ప్రారంభించి రాష్ట్ర ప్రజలకు వాస్తవాలను వివరించి , యువతలో చైతన్యం నింపి సైకో పాలన అంతమొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారని, రాష్ట్ర ప్రజలలో మార్పు తీసుకొని వచ్చి తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి ముఖ్య కారకులు నారా లోకేష్ అని శ్రీరామ్ శ్రీనివాసులు పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవిస్తూ..బాధ్యతగా వ్యవహరిస్తాం

- విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ పిలుపు



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జాతీయ స్థాయిలో, మన రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు పెంచటమే కాకుండా..రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎంపీలందరం కలిసికట్టుగా కృషి చేస్తామని విజయవాడ ఎంపిగా గెలిచిన కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఢిల్లీలో ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి ఎంపీలందరితో కలిసి ఫోటో దిగారు. ఎన్డీయే పక్ష భాగస్వాముల సమావేశంలో పాల్గొనేందుకు కేశినేని శివనాథ్ గురువారం రాత్రి గన్నవరం ఎయిర్ ఫోర్ట్ నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

## ఏపీలో ఘర్షణ వాతావరణం... కాబోయే సీఎం రియాక్షన్ ఇదే!

**గుంటూరు, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీలో ప్రధానంగా ఈ రోజు పలు అవాంఛనీయ ఘటనలు జరిగిన సంగతి తెలిసిందే. వాస్తవానికి ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడినప్పటి నుంచీ పలు ఘర్షణలు జరుగుతున్న నేపథ్యలో.. శుక్రవారం వైసీపీ కీలక నేతల ఇళ్లపై దాడులు జరిగిన పరిస్థితి. ఇందులో భాగంగా... మాజీమంత్రి కొడాలి నాని, వల్లభనేని వంశీ ఇళ్లపై దాడులు జరిగాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు స్పందించారు. ఇందులో భాగంగా... కొడాలి నాని ఇంటికి పెద్ద ఎత్తున చేరుకున్న తెలుగు యువత నేతలు కోడి గుడ్లతో దాడి చేశారు. ఈ సందర్భంగా కొడాలి నాని.. రాజకీయాలనుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు అవకులూ చెవాకులూ పేలిన కొడాలి నాని.. ఇప్పుడు మౌనంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నిస్తూ.. తమకు సమాధానం చెప్పాలని అన్నారు. ఇదే క్రమంలో... మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇంటిపైనా దాడికి ప్రయత్నం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు వంశీ నివాసం ఉండే అపార్ట్మెంట్ ను నాలుగు వైపులా చుట్టు ముట్టి.. వాహనాల్లో తిరుగుతూ హల్ చల్ చేశారు. ఇదే సమయంలో వంశీ ఉంటున్న ఫ్లోర్ వైపు రాళ్లు వేశారని అంటున్నారు. ఈ సమయంలో పోలీసులు రంగప్రవేశం చేసి శ్రేణుల్ని చెదరగొట్టారు. ఇదే సమయంలో... రాజమండ్రిలోనూ వైసీపీ నేత మార్గాని భరత్ ఎంపీగా ఉన్న సమయంలో వేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేశారు. ఇలా ఏపీలో వరుసగా పలు ఘర్షణలు జరిగిన పరిస్థితి. ఈ సమయంలో టీడీపీ అధినేత, ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. వైసీపీ కవ్వింపు చర్యలపై టీడీపీ క్యాడర్ సంయమనం పాటించాలని పిలుపునిచ్చారు. అవును... ఏపీలో పలు ఘర్షణపూరిత ఘటనలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చంద్రబాబు స్పందించారు. ఇందులో భాగంగా... రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల అనంతరం జరుగుతున్న వైసీపీ కవ్వింపు చర్యలు, దాడులపై టీడీపీ క్యాడర్ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైసీపీ కవ్వింపు చర్యల పట్ల నాయకులు సైతం అలెర్ట్ గా ఉండి.... ఎటువంటి దాడులు, ప్రతి దాడులు జరగకుండా చూడాలని చంద్రబాబు కోరారు. ఇదే క్రమంలో... వైసీపీ మూకలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా పార్టీ కార్యకర్తలు పూర్తి సంయమనం పాటించాలి. పోలీసు అధికారులు సైతం శాంతి భద్రతలు అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నా అని చంద్రబాబు ఆన్ లైన్ వేదికగా ఆదేశాలు జారీ చేశారు.



ఏలూరు జిల్లా, నూజివీడు శాసనసభ్యులు కొలుసు పార్థసారథి నీ గౌరవ పూర్వకంగా కలిసి అభినందనలు తెలుపుతున్న అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు... **వార్తా ప్రభ, నూజివీడు**

# నీరు-చెట్టు రైతుల బకాయిలు ఐదు సంవత్సరాలుగా పెండింగ్ లో పెట్టడం దుర్మార్గం

- ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటాం
- తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు
- ఉండవల్లిలో చంద్రబాబును కలిసి నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల నివేదిక సమర్పించిన ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు

**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 2014 నుంచి 2019 వరకు నీరు చెట్టులో అన్ని రకాల అనుమతులతో చేసిన పనులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల్లో రైతులు చేసిన పనులకు సంబంధించి వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టడం దుర్మార్గం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. గురువారం రాత్రి నీరు చెట్టు పెండింగ్ బిల్లులపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నీరు చెట్టు పెండింగ్ బిల్లుల గ్రీవెన్స్ సెల్ బాధ్యులు,సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు ఉండవల్లి లోని చంద్రబాబు నాయుడు నివాసంలో ఆయనను కలిసి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించారు. ఇదే విషయమై ఈరోజు ఉదయం విజయవాడలోని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుంచి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ... గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అన్ని రకాల అనుమతులు ఇచ్చి జీ.వో 187 ద్వారా నీరు చెట్టు పథకంలో చెరువుల పూడికతీత,కాలువల పూడికతీత, చెక్ డ్యామ్ ల నిర్మాణం,పంట కుంటల నిర్మాణం తదితర నీటి సంరక్షణ పనులను ఉమ్మడి 13 జిల్లాల్లోని రైతులు నీటి సంఘాల ప్రతినిధులు,18,544 పనులను పూర్తిచేసి సి.ఎఫ్.ఎం.ఎస్ లో టోకెన్ బడిన తరువాత రూ.1303 కోట్లకు సంబంధించిన వై.సీ.పీ ప్రభుత్వం రకరకాల మెమో లతో కక్ష సాధింపు చేసి నిలుపుదల చేయగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు





2021లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నీరు చెట్టు పెండింగ్ బిల్లుల ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేసి బకాయిలు ఉన్న రైతులను సమన్వయం చేసి రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవటంతో మొత్తం ఇప్పటి పనులుచేసిన రతులచే వరకు 9,391 రిట్ పీటీషన్స్ వేయటం జరిగిందని, రాష్ట్ర గౌరవ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో మరలా 6,625 మంది రైతులు ధిక్కారణ పిటిషన్లు వేయగా 2022 మార్చి నుంచి 2024 ఏప్రిల్ వరకు రాష్ట్ర ప్రభుత్వం గతిలేని స్థితిలో 20 జీ.వోలు ఇచ్చి రైతులకు ఇప్పటివరకు రూ.968 కోట్లు చెల్లించిందని ఇంకను రైతులకు రూ.425 కోట్లు చెల్లించవలసి ఉందని చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. దీనిపై చంద్రబాబునాయుడు స్పందిస్తూ మన ఎన్డీఏ ప్రభుత్వం దీని మీద పూర్తి స్థాయిలో సమీక్షించి రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పూల బొకే అందజేసి ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన భద్రత

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను కట్టుదిట్టమైన భద్రతతో గోదాములో భద్రపరిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయినందున గొల్లపూడిలోని గోదాములో ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరిచి సీల్ వేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎన్నికల ఇతర సామగ్రిని భద్రపరిచే కలెక్టరేట్లోని గోదామును పరిశీలించి దానికి కూడా సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను పార్లమెంటరీ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా గొల్లపూడిలోని గోదాములో భద్రపరిచినట్లు తెలిపారు. అదేవిధంగా ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించిన స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిస్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టరేట్లోని ప్రత్యేక గోదాములో సురక్షితంగా భద్రపరిచినట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ పోయింది... ఫ్లెక్సీల సీజన్ వచ్చింది

జోరుగా విజేతల ఫ్లెక్సీలు ఏర్పాటు



**రాజమండ్రి, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి )**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్చి 16 నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ గురువారం సాయంత్రంతో ముగిసింది.దీంతో బంపర్ విజయాన్ని సొంతం చేసుకున్న కూటమి నాయకులు తమ అభిమాన నేతల ఫ్లెక్సీలు ఏర్పాట్లు మొదలుపెట్టారు. గత నెల 13న ఎన్నికల జరగడం ఈనెల 4న ఫలితాలు వెలువడడం అందరికీ తెలిసిందే. అయితే ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగక ఘన విజయం సాధించినప్పటికీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడానికి కోడ్ అడ్డంకిగా ఉండడంతో చాలామంది గెలుపొందిన నాయకుల ఫ్లెక్సీలను తయారు చేయించి ఉంచుకున్నారు. కోడ్ ముగుసే వరకూ ఎదురు చూసారు గురువారం అయిదు గంటలు దాటగానే ఫ్లెక్సీలు అన్ని ఏర్పాటు చేసి అభిమానాల్ని చాటుకుంటున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఈ ఫ్లెక్సీలు సందడి మామూలుగా లేదు. మండల కేంద్రమైన కడియం, వేమగిరిలో భారీ ఫ్లెక్స్ లు వెలిశాయి.రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గంలో ఘనవిజయం సాధించిన గోరంట్ల బుచ్చయ్య చౌదరితో పాటు ఈ నియోజకవర్గంలో నుంచి నిడదవోలు వెళ్లి జనసేన పార్టీ నుంచి పోటీ చేసి ఘన విజయం సాధించిన కందుల దుర్గేష్ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటు కుంటున్నారు. శుక్రవారం నుంచి ఈ ఫ్లెక్సీలు ఏర్పాటు మరింత ఊపొందకుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

- భువనగిరి పార్లమెంటు సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి.



**కూకట్ వల్లి, జూన్ 7(వార్తాప్రభ):**47 వ జాతీయ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 రెండవ రోజు పోటీలలో భాగంగా కేరళ, రాజస్థాన్ లీగ్ ను ప్రారంభించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి ,జాతీయ త్రో బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని , తెలంగాణ త్రో బాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా ఛామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని, క్రీడా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ కృష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉపాధ్యక్షులు కృష్ణ రాజపుత్, చిత్ర షినోయ్, శ్వేతా రెడ్డి, కోశాధికారి జమీల్, కోచ్ లు, జాతీయ రిఫరీ బోర్డు, మరియు దేశంలోని 26 రాష్ట్రాలకు సంబంధించిన త్రో బాల్ జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న మరో వ్యక్తి నగర బహిష్కరణపొడిగిస్తూ......

## ఉత్తర్వులు జారీ చేసిన నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ, ఐ.పి.ఎస్.

**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, మత్తుపదార్థాలను సేవించి అల్లర్లకు పాల్పడి, సమాజంలో అలజడి సృష్టిస్తున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఏరియాకు చెందిన షేక్ కరిముల్లా నగర బహిష్కరణను మరో ఆరు నెలలపాటు పొడిగిస్తూ ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ ఆదేశాలు ఇచ్చారు. షేక్ కరిముల్లా వివిధ నేరాలకు సంబంధించి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చిన అనంతరం కూడా తమ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడం వలన మరియు నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలుగ జేస్తున్నందున వీరిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి బహిష్కరించటమైనది. నగరంలో ఉన్న చెడునడత కలిగిన వ్యక్తులపై ఇప్పటికే పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించడం జరిగింది. వీరు ఏదైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే వారిపై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాగే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో చెడు నడత కలిగిన వ్యక్తులు ప్రజా జీవనానికి భంగం కలిగించటంగాని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిని ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదే విధంగా నేర ప్రవృత్తిని మార్చుకోకుండా నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఏర్పాటు చేసి అటువంటి వారి సమాచారం సేకరించి నగర బహిష్కరణ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ పి.హెచ్.డి.రామకృష్ణ తెలియజేశారు.

## నూతన సి .ఎస్. నీరాబ్ కుమార్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసిన ఐక్య వేదిక సభ్యులు

- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు కొంతమంది పోలీస్ మరియు ఎన్నికల అధికారులు
- ప్రదర్శించిన అత్యుత్సాహంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి విజ్ఞప్తి
- ఉపాధ్యాయుల అక్రమ బదిలీల వ్యవహారంపై విచారణకు ఆదేశించాలి.
- ఐక్యవేదిక చైర్మన్ కె ఆర్ సూర్యనారాయణ



**అమరావతి, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతనంగా నియామకమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా ఐక్యవేదిక చైర్మన్ కె ఆర్ సూర్యనారాయణ మరియు సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వచ్చే కొత్త ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతిగా ఉండాలని ఉద్యోగుల డిమాండ్లు పరిష్కారానికి కృషి చేయాలని దీనికి మీరు ప్రధాన భూమిక పోషించాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్రంలో జరిగిన అంతర్గత సమావేశాలకు కావాలని ఆటంకాలు సృష్టించి వారి పరిధిలో లేని అంశంపై వాళ్ల పరిది కిమించి ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా నెల్లూరు మరియు శ్రీకాకుళంలో జరిగిన అంతర్గత సమావేశాలపై అక్కడ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగస్తులపై అనుచితంగా ప్రవర్తించిన విషయాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఉపాధ్యాయుల అక్రమ బదిలీ వ్యవహారం పై విచారణకు ఆదేశించాలని కోరారు ఈ బదిలీల్లో కొన్ని కోట్ల అవినీతి జరిగిందని అక్రమంగా బదిలీలను జరపడం ద్వారా కొన్ని సంవత్సరాలుగా బదిలీ కోసం మంచి స్థానాలు పొందడం కోసం వేచి ఉన్న ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతారని వివరించారు. ప్రసార మాధ్యమాలు మరియు పత్రికల్లో వచ్చిన వివరాల ప్రకారం ఈ అక్రమ బదిలీల్లో చాలామంది అధికారుల పాత్ర కూడా ఉండిఉండవచ్చని అనుమానంగా ఉందని వివరించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కలిసిన వారిలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాజీ పఠాన్ వైస్ చైర్మన్ కేదారేశ్వర, ట్రెజరర్ జి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాస్ రావు, నాగ సాయి కిషోర్ మరియు బ్రహ్మాజీలు పాల్గొన్నారు .

## ముదిరాజ్ కులాన్ని విస్మరించిన రాజకీయ పార్టీలు

ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ రాష్ట్ర మహాసభ లో వక్తలు



**విజయవాడ జూన్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ముదిరాజ్ అధ్యక్షులు కొర్నా వెంకటనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడలో ముదిరాజ్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాఅఖిలభారత్ కోలి ముదిరాజ్ ఆల్ ఇండియా యూత్ అధ్యక్షులు కేసరి మహేంద్ర ముదిరాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ముదిరాజులు సుమారుగా 20 లక్షల మంది ఉన్నప్పటికీ మమ్మల్ని గుర్తించని ప్రభుత్వాలు తప్పుల జనగణన వల్ల3 లక్షల చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఆంధ్రప్రదేశ్లో 175 నియోజకవర్గాల్లో కూడా ముదిరాజులును గుర్తించిని దాఖలాలు లేవు ఒక ఎమ్మెల్యే,లేదా ఒక ఎమ్మెల్సీ కూడా ఇవ్వని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు.ముదిరాజులని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేట్ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని సట్ట సభల్లో నామినేట్ పదవుల్లో గుర్తించవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న ముదిరాజుల అందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు శివాజీ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులకు బీసీ డీ నుంచి . బీసీ ఏ గ్రూపులోకి మార్చాలని ముదిరాజులకుకులవృత్తి కలిగించాలని మరియుఉద్యోగ రంగాల్లో వెనకబడి ఉన్నటువంటి ముదిరాజులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బీముదిరాజ్ మహాసభ కృష్ణా జిల్లా అధ్యక్షులు తుమ్మా శ్రీనివాసరావు మాట్లాడు ఏ పార్టీ వచ్చిన ముదిరాజులు కులస్తులకు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఓటు బ్యాంకు ఏ పార్టీలోనైనా పార్టీ జండాలకే పరిమితం చేస్తున్నారు కానీ పదవుల విషయం వచ్చేటప్పటికి అన్యాయం జరగట్లేదని ఈ విధానం అవలంబిస్తున్నటువంటి విధానం మార్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్రఅధ్యక్షులు కొర్రన నారాయణ ముదిరాజ్ ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ కార్యదర్శి సాంబశివరావు ముదిరాజ్ రాజు ముదిరాజ్ పరసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చిన్నారి ముదిరాజ్ మహేష్ ముదిరాజ్ తోకల రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజల విజయం

- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య



**ఇబ్రహీంపట్నం జూన్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):-**తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య కార్యాలయంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు జనసేన నాయకులు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం జనసేన పార్టీ తేజ ఆధ్వర్యంలో తుమ్మలపాలెం కు చెందిన జనసైనికులుమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి విజయం ప్రజల విజయమని, కూటమిలోని అన్ని పార్టీలు జనసేన, బిజెపి, తెలుగుదేశం పార్టీల నాయకులు శక్తి వంచన లేకుండా విచ్చేసి అన్న విజయం చేకూర్చాలని తెలిపారు. అనంతరం డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సొసైటీ సభ్యులు కేక్ కటింగ్ చేసి జంపాలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రామినేని రాజశేఖర్, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి చెన్నూబోయన చిట్టి బాబు,స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను అభినందించిన నల్లాని రాజేశ్వరి



**అనంతపురము, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**టిడిపి కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ఆ పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్యే నారా లోకేష్ ను ప్రముఖ విద్యావేత్త, కాలమిస్ట్, సామాజిక కార్యకర్త, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. మంగళగిరి శాసనసభ్యునిగా 91 వేలకు పైగా మెజారిటీ రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం ఉండవల్లి లోని క్యాంప్ ఆఫీసులో లోకేష్ ను కలిసిన ఆమె ఘనంగా సత్కరించారు. దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వరి తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా ఇవ్వడంతో లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ సిఇఓ గుత్తా హరి పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ నాయకులు డప్పు కొట్టు హరిబాబు యాదవ్ జన్మదిన వేడుకలు



**హైదరాబాద్, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి )**గోకుల్ కృష్ణ ఫౌండేషన్ అప్డేట్ వ్యవస్థాపకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి డప్పుకొట్టు హరిబాబు యాదవ్ కి జన్మదిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ అటు బాబు యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంకా వందేళ్ల పుట్టినరోజులు పూర్తి చేసుకోవాలని మరిన్ని అత్యున్నత శిఖరాలని అధిరోహించాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవితాన్ని గడపాలని మానవ సేవయే మాధవసేవగా పరమావధిగా పరిగణించాలని అన్నారు. పుట్టినరోజు వేడుకల్లో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, డైరెక్టర్ పెద్దరాజు మధు, రాజేష్, పవన్, కృష్ణ, రాము లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సోమన్న అండ.....అక్రమ నిర్మాణదారులకు

# కొండంత అండ

● కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో యదేచ్ఛగా అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు. ● అక్రమ ఆదాయంకు అలవాటు పడ్డ కూకట్ పల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు ● బస్తీలను కూడా వదలని సోమన్న ● ట్రాన్స్ఫర్ అయ్యేలోపు టార్గెట్ ను పూర్తి చేసుకోవడమే సోమన్న లక్ష్యం. ● సర్కిల్ కమిషనర్.. విజిలెన్స్ అధికారులకు కంటపడకుండా అందిన కాడికి దండుకోవడమే సోమన్న ధ్యేయం. ● ఉదయం 6 గంటల నుండే సోమన్న వసూళ్ల పర్వం

**కూకట్ పల్లి,జూన్ 7(వార్తాప్రభ):** హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న కూకట్ పల్లి నివాసానికి అనువైన ప్రాంతం కావడంతో భారతదేశ నలుమూలల నుంచి తెలుగు ప్రజలే కాకుండా ఇతర ప్రాంత ప్రజలు కూడా మక్కువ చూపుతుంటారు. వృత్తిరీత్యా కూకట్ పల్లి కి వచ్చి లక్షలాదిమంది ప్రజానీకం జీవనం సాగిస్తుంటారు. ప్రతి ఒక్కరికి ఈ ప్రాంతంలో సొంత ఇల్లు కట్టుకోవాలి అన్న తపన.పేద మధ్యతరగతి ప్రజలే కాక ధనికులు కూడా ఈ ప్రాంతంలో ఎక్కువగానే ఉంటారు. 40 గజాల జాగల నుంచి ఎకరాల కొద్ది స్థలాలలో ఇల్లు నిర్మించుకోవడం బహుళ అంతస్తుల భవనాల నిర్మించడం ఈ ప్రాంత ప్రజలకు నెలవు. పేదవారు 40 గజాల నుండి 80 గజాల లోపు బస్తీలలో స్థలాలు కొనుక్కొని ఇల్లు నిర్మించుకుంటారు. ఈ ప్రాంతంలో అసలుకే అనుమతులు ఉండవు. ఇదే అధునిక చూసుకొని పేదవారిపై కొరడా జులుపించి సోమన్న అక్రమ వసుళ్లకు పాల్పడుతున్నారు.కాలనీలలో నిర్మించే అనుమతులు లేని భవంతులపై మొదట్లోనే దండుకున్న సోమన్న అవి చాలా వనీ కొద్ది రోజుల్లో ట్రాన్స్ఫర్ ఉండడంతో తిరిగి సొంతంగానే కాలనీలో ఆఫీస్ సమయం లో కాకుండా ఉదయం సాయంత్రం వేళలో పర్యటించి అక్రమవసుల్లకు పాల్పడుతున్నారు.పాత బిల్డింగ్లపై ఒకటి రెండు అంతస్తులు నిర్మించుకున్న,పెంట్ హౌస్ వాటర్ ట్యాంక్ నిర్మించుకున్న వాడిని కూడా వదలకుండా అందిన కాడికి దండుకుంటున్నారు సోమన్న. ఉన్నతాధికారుల నుండి ఇబ్బందులు కలగకుండా నోటీసులు ఇచ్చి ముందుగా వారిని గుప్పిట్లోకి తీసుకొని నోటీసుల పేరుతో వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్నారని నిర్మాణదారు బాహటం గానే పేర్కొంటున్నారు.అక్రమ నిర్మాణదారులు అడిగిన కాడికి ఇవ్వకపోతే పెంచి పోషిస్తున్న ఆర్టిఏ బ్యాచ్ కి చెప్పి వారికి అక్కడ జరుగుతున్న సమాచారం మొత్తం వారి చేతిలోకి ఇచ్చి వారితో కేసులు వేయించి సెటిల్మెంట్లు చేసుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. సోమన్ననే కాకుండా క్రింది స్థాయి సిబ్బంది ఆగడాలు కూడా పెచ్చురిల్లుతున్నాయి. విజిలెన్స్ అధికారులు కళ్ళు లేని కబోజుల్లా వ్యవహరిస్తున్నారని .వారి అండదండలు కూడా వీరికి ఉండడంతోనే అక్రమ నిర్మాణదారులు నిర్మాణాలు చేపడుతున్నారని వీరి అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో బస్తీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, త్రాగునీరు సమస్య, కరెంటు లో వోల్టేజ్ సమస్యలు, గవర్నమెంట్ వచ్చే ఆదాయం కూడా గండి కొడుతున్నారు అని స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు బాహాటంగానే పేర్కొంటున్నారు.కొంతమంది అధికారుల వసుళ్లపర్వంతో బస్తీలలో,కాలనీలలో రాజకీయ నాయకులు కూడా వసుళ్లకు పాల్పడుతూ అక్రమ ఆదాయంతో కోట్లకు పడగలెత్తి ఆరాచకాలు పాల్పడుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారుల వసుళ్లపర్వంపై ఉన్నతాధికారులు నిగా పెట్టి క్రమ నిర్మాణాలు కూడా చేపట్టకుండా ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.


కమల ప్రసన్న నగర్ అక్రమ నిర్మాణం


వివేకానంద నగర్.లో అక్రమ నిర్మాణం


నూజివీడు శాసన సభ్యులుగా ఎన్నికైన మాజీ మంత్రి కోలుసు పార్థసారథి ని ఏపీ సెక్రటేరియట్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా. బత్తుల అప్పారావు నేతృత్వం లో సచివాలయ ఉద్యోగులు కలసి అభినందనలు తెలిపిన చిత్రం **–వార్తా ప్రభ, నూజివీడు**

## మంచినీటి సమస్య పరిష్కారం కోరుతూ,.

# ఖాళీ బిందెలతో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడలో 7 వ డివిజన్, మొగల్రాజపురం,సున్నపు బట్టీల సెంటర్, దాసరి రమణ నగర్, ఇందిరా నగర్, చర్చ్ రోడ్డు ప్రాంతాలలో గత రెండు నెలలుగా మంచినీటి సరఫరా లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోని కారణంగా సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం పడమట, సర్కిల్ 3కార్యాలయం ఎదుట ఖాళీ బిందెలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు అప్పురబోతు రాము మాట్లాడుతూ వేసవికాలంలో మంచినీటి సరఫరా లేక స్థానిక ప్రజలు నానా ఇబ్బందులకు గురయ్యారని, అధికారులు మాత్రం సమస్యను పరిష్కరించలేకపోయారని విమర్శించారు. కలుషిత మంచినీటి సరఫరాలా కూడా అధికారుల వైఫల్యం పూర్తిగా ఉందని ఆరోపించారు. కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు కానీ ప్రజలకు కనీసం మంచినీరు కూడా సరఫరా చేయలేకపోతున్నారని అన్నారు. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటిబొట్టుకు ముక్కు పిండి చార్జీలు వసూలు చేస్తున్నారు కానీ నాణ్యమైన మంచినీరు ఇవ్వలేకపోతున్నారని అన్నారు. రెండు నెలలుగా మంచినీరు లేక డివిజన్ వాసులు గొంతులు ఎండ పెట్టుకున్నారని అన్నారు. పంపింగ్ మోటారు సరిగా లేని కారణంగా నీటి సరఫరా చేయలేకపోతున్నామని అధికారులు చెప్పి రెండు నెలలు అయిందని, కొత్త మోటారు తీసుకువచ్చి పది రోజులు అయిందని దానిని బిగించడానికి టైం లేదని అధికారుల అశ్రద్ధ చేయటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన నీరు చాలక అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. సరఫరా చేసిన నీరు కూడా కలుషితమై ప్రాణాలు కూడా పోగొట్టుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణ, మహిళా సమైక్య నాయకురాలు బి శాంత, పూసర్ల పాప, కాంతమ్మ, సింహాచలం, కుమారి, విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఈసారి అడ్వకేట్ జనరల్ కిరీటం ఎవరికి దక్కుతుంది

## దమ్మలపాటి శ్రీనివాస్ కా..... డి.వి.రావు కా... ఎవరికి దక్కేను ఈ అవకాశం



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుత అడ్వకేట్ జనరల్ శ్రీధరన్ శ్రీరామ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దానితో అడ్వకేట్ జనరల్ పోస్టుకు ఎవరి స్థాయిలో వారు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రధానంగా మాజీ అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్, సుప్రీమ్ కోర్ట్ న్యాయవాది డాక్టర్ డి వి రావు ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. కులం, గత అనుభవం దమ్మలపాటి కి కలిసివచ్చే అంశాలు కాగా 250 కు పైగా ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు, 2000 కు పైగా కేసులు వాదించిన అనుభవం, చంద్రబాబు తో వున్న అనుబంధం డి వి రావుకు కలసివచ్చే అంశాలు. ఇలావుండగా ఈమధ్య కాలంలో ఓ జిల్లాలో వాదించిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలు జిల్లా నాయకులకు ఇబ్బంది కలిగించడం వలన జిల్లా నాయకత్వం డి వి రావు కు సహకరిస్తుందా అన్నది సందేహమే న్యాయస్థానాలు 24 గంటలూ పనిచేయాలని వుమ్మడి రాష్ట్రంలో డి వి రావు చేసిన పాదయాత్ర, గుట్కాల నియంత్రణ కు ఆయన కృషి, చెరువులు మరియు ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ఆయన చేస్తున్న ప్రయత్నాలు వంటి అంశాలను బాబు పరిగణలోకి తీసుకుంటారా అన్నది వేచిసూడాలి. గతంలో కూడా ప్రధాన సమాచార హక్కు కమీషనర్ పోటీలో కూడా డి వి రావు పేరు వినిపించినప్పటికీ చివరి నిమిషంలో వేరే వారికి ఆ పదవి వరించింది. ఈ సారి ఈ అవకాశం ఆయన గుమ్మం తొక్కనుందా...కాలమే నిర్ణయించాలని ఆయన అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు

# డా.కెఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 27 వరకూ ఆర్జిత సెలవు మంజూరు.

**అమరావతి, జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకూ అనగా 21 రోజుల పాటు ఆర్జిత సెలవు మంజూరు చేస్తూ సాధారణ పరిపాలన శాఖ జిఓఆర్టీ సంఖ్య 1058 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.డా.కెఎస్.జవహర్ రెడ్డి ఆర్జిత సెలవు మంజూరు చేయాల్సిందిగా గురువారం ప్రభుత్వానికి దరఖాస్తు చేసిన నేపధ్యంలో ఆమేరకు అఖిల భారత లీవ్ రూల్స్ 1955 ప్రకారం ఆర్జిత సెలవు మంజూరు చేస్తూ సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం డా.జవహర్ రెడ్డి తదుపరి పోస్టింగ్ కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా సిఎస్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం ఘడియలకు ముందస్తుగా.....

# 42 వ,డివిజనులో తెదేపా నాయకులు ఆధ్వర్యంలో జైత్రయాత్ర



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్డీయే కూటమి సారధ్యంలో రాష్ట్ర చరిత్ర ను సువర్ణాక్షరాతో లిఖించిన కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టాభిషేకం శుభ ఘడియలకి ముందస్తు గా స్వాగతం పలుకుతూ. శుక్రవారం జైత్రయాత్ర నిర్వహించారు. రాష్ట్రంలో రానుంది రామరాజ్యమే కావాలని ఏకపక్షంగా తీర్పు ఇచ్చిన రాష్ట్రంలో ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలుపుతూ సాగిన ఈ విజయోత్సవ ర్యాలీ లో వందలాది మంది తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. 42వ డివిజన్లో. తెలుగుదేశం పార్టీ విజయోత్సవ వేడుకలు సందర్భంగా శివాలయం సెంటర్లో కేక్ కటింగ్ కార్యక్రమం మరియు డివిజన్ మొత్తం ఘనంగా విజయోత్సవ ర్యాలీ ఈ కార్యక్రమంలో 42 డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ 41వ డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ 42వ డివిజన్ సెక్రెటరీ పెద్ది సతీష్ డివిజన్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెహమాన్ నజ్జు శివ ప్రకాష్ టిఎన్టియుసి అధ్యక్షులు హనుమంతరావు గజపతి దివాకర్ శా మ్ విజయ సంధ్య భవానిపురం సీనియర్ నాయకులు పిట్టల సాంబశివరావు తదితరులు పాల్గొని విజయోత్సవ వేడుకలు జయప్రదం చేశారు.




# విద్యా విత్తన రైతు కుల బాంధవులు వారే





**విస్సన్నపేట జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా 1989 సంవత్సరంలో రికగ్నైజ్డ్ శ్రీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ ను మేడా మోహనరావు తాటి ఆకు పూరిపాకలో ప్రారంభించి విద్య జ్యోతిని వెలిగించటం జరిగింది. ఆనాడు కేరళ టీచర్ల బోధనతో విద్యా వ్యవస్థలో ఎడ్యుకేషన్ అబ్ కు తొలిమెట్టు వేసింది ప్రస్తుత శ్రీ సిద్దార్థ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ అధినేత మేడా మోహనరావు అనే చెప్పాలి. ఆనాడు విసన్నపేట మండల కేంద్రం డెవలప్ కాకపోయినా ధైర్యంతో విసన్నపేట ఏ కొండూరు రోడ్డులో ఇంగ్లీష్ మీడియం శ్రీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ రికగ్నైసేడ్ ను ఏర్పాటు చేసిన ఆయన ప్రిన్సిపాల్ గా బోధకుడుగా ఆఖరికి టైం ప్రకారం సమయానుకూలంగా స్కూల్ పిరియడ్స్ కు అనుగుణంగా బెల్ బాయ్ గా అన్ని తానే సారధి ఐ శ్రీ సిద్దార్థ పబ్లిక్ స్కూల్ అనే మానస పుత్రికను ఆప్యాయతతో పెంచి పెద్ద చేస్తూ ఇంతింతై వటువింతై అన్న చందంగా విలువలకు విశ్వసనీయతకు ప్రాథమిక విద్యను ఆనాటి బాలలకు ఆయన బోధించిన బోధనలు ఈనాడు ఒకే సంవత్సరం 10వ తరగతికి చదువుకున్న 14 మంది విద్యార్థులు అమెరికాలో 100 కి.మీ వ్యాసార్థం లో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడ్డారంటే ఆయన చలువ అనే చెప్పాలి. 1996వ సంవత్సరంలో జూనియర్ కళాశాల విద్యను అందించిన ఘనత వికాస్ విద్యా సంస్థల అధినేత నరెడ్ల నర్సిరెడ్డి కే దక్కుతోంది. ఆనాటి సుదీర్ఘ కాలంగా ఎన్నిక అవుతూ వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన గడ్డం సత్యనారాయణ రెడ్డి మనువడు అయిన నరెడ్ల నర్సిరెడ్డి తాతయ్యతో తాను ఎస్ ఐ ని అవుతానని తన కోరికను చెప్పడంతో ఆనాటి నూజివీడు డి.ఎస్.పి రత్తయ్య వద్ద ఉద్యోగ సంబంధించిన సలహాలు తీసుకునేందుకు పంపడం జరిగింది . ఆ సమయంలోనే జూనియర్ కళాశాల పెట్టాలన్న ఆలోచన రావడంతో మిత్రుల సహకారంతో పదవ తరగతి పరీక్షలో రాస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రతి ఒక్కరినే కలుస్తూ ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ ఐ ఓ నిబంధనలకు అనుగుణంగా వికాస్ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. స్పర్థయా వర్ధతే విద్య అన్న నానుడిని అనుసరించి కాలక్రమంలో ఒకవైపు డిగ్రీ పీజీ డిప్లమో టిటిసి బిఈడి పాలిటెక్నిక్ ఎం ఫార్మసీ తదితర కోర్సులతోపాటు విద్యాపరంగా విస్తరించే క్రమంలో శ్రీశ్రీ భారత్ వీటితోపాటు ప్రభుత్వం జూనియర్ కళాశాల వైసిపి ప్రభుత్వంలో ఏర్పాటు అయిన మహిళా జూనియర్ కళాశాల నిరుద్యోగులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేందుకు బాల్యంలో నవోదయ ఎంట్రన్స్ లకు సాధనా ట్యుటోరియల్స్, టిటిసి బీఈడీఎస్ఐ నర్సింగ్ తదితర పోస్టులకు కె.వి.ఆర్, కె ఎస్ ఆర్, విన్నర్ రాంబాబు, కుమార్ ఎడ్యుకేషనల్ సోసైటీ వంటి కోచింగ్ సెంటర్లు అందుబాటులోకి వచ్చాయి. ఆనాడు బిఈడి చేయాలంటే సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి చదువుకునే పరిస్థితి ఉన్న కాలం నుండి ఈనాడు పక్క రాష్ట్రాల నుండి కూడా మన విస్సన్నపేటకు కౌన్సిలింగ్ ద్వారా రకరకాల కోర్సులను నేర్చుకునేందుకు వేలాది మంది విద్యార్థులు రావడం జరిగిందంటే అది నిజంగా స్థానికంగా ఉన్న విద్యాసంస్థల అధినేతలు విద్యా వ్యవస్థపై చూపిన అపారమైన ఆసక్తి అని చెప్పాలి. ఈనాడు ప్రపంచంలో అత్యధిక దేశాలలో డాక్టర్లు ఇంజనీర్లు ప్రొఫెసర్లు పారిశ్రామికవేత్తలు పలు రాష్ట్రాలలో గెజిటెడ్ అధికారులు గా వ్యాపారవేత్తలుగా సేంద్రీయ వ్యవసాయ అందించే మెగా రైతులుగా అత్యంత స్థాయికి ఎదగటానికి కారణం విద్య అనే విత్తనాలను నాటిన విద్యా విత్తన రైతు కుల బాంధవులు అందరికీ చేతులెత్తి మొక్క వలసిందేనని విద్యార్థుల తల్లిదండ్రులు సర్వత్ర అనుకుంటున్నారు.

# కంప్యూటర్ రంగ విద్యార్థులు అల్గారిథమ్స్పై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**విజయవాడ పశ్చిమ జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కంప్యూటర్స్ రంగ విద్యార్థులు అల్గారిథమ్స్పై నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడు మంచి అవకాశాలను పొందుతారని కష్ణా విశ్వవిద్యాలయం కంప్యూటర్స్ విభాగ ఆచార్యులు డాక్టర్ ఎం బాబురెడ్డి అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 'డిజైన్ ఆఫ్ ఎఫిషియంట్ అల్గారిథమ్స్' అంశంపై సదస్సును ఆ కళాశాల సెమినార్ హాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హజరైన డాక్టర్ ఎం బాబురెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్స్ విభాగంలో అల్గారిథమ్స చాలా ముఖ్యమైన అంశమన్నారు. కంప్యూటర్స్లో పట్టు సాధించాలంటే అల్గారిథమ్స్లో అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. ఈ అంశంపై లోతైన విశ్లేషణ చేయగలిగినప్పుడు ఈ రంగంలో మంచి పట్టును సాధించగలరన్నారు. ముఖ్యంగా కంప్యూటర్స్ రంగ విద్యార్థులు తమతమ రంగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ వాటిపై పట్టు సాధించాలని సూచించారు. ఈ విధమైన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులకు వారివారి రంగాల్లో వస్తున్న మార్పులను తెలియజేసేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష, ఎం వెంకటేశ్వరరావు, విభాగాధిపతి పీ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జూలై 7 న వరంగల్ లో లక్షలాది మందితో జరిగే మాదిగల కవాతును విజయవంతం చెయ్యాలి

**సిద్దిపేట జూన్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సభ అధ్యక్షత ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముం ద్రాతి కృష్ణ మాదిగ వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు పెర్క పరశురాం మాదిగ,జిల్లా ఇంఛార్జి మాల్లిగారి యాదగిరి మాదిగ,మెదక్ పార్లమెంట్ ఇంచార్జి లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ,ఎం ఈ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి మాదిగ లు హాజరైయ్యారు.

# ఈవీఎంల హ్యాకింగ్ పై చంద్రబాబు వైఖరి ఏమిటి ?

- ఈవీఎంలను ట్యాంపరింగ్ చేయవచ్చని చంద్రబాబు చేసిన ప్రకటనకు కట్టుబడి ఉన్నారా?
- ఈవీఎంల హ్యాకింగ్ పై వస్తున్న అనుమానాలను నివృత్తి చేయాలి?
- ప్రజా సంఘాల డిమాండ్



**విజయవాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సందర్భంగా ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారన్న అనుమానాలు వస్తున్న నేపథ్యంలో వాటి పనితీరుపై ఉన్న సందేహాలను ఎన్నికల సంఘం నివృత్తి చేయాలని పలు ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వివిఆర్ కృష్ణంరాజు , ఆంధ్ర అడ్వకేట్ ఫారం కన్వీనర్ బి అశోక్ కుమార్, బెటర్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ శ్రీమతి సునీత లకం రాజు తదితరులు నేడు గవర్నర్ పేట లోని ఒక హొటల్లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వి వి ఆర్ కృష్ణంరాజు మాట్లాడుతూ ఈవీఎంల పనితీరుపై ముఖ్యంగా స్పందించాల్సింది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడే నన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ఈవీఎంల పని తీరుపై పలు సందేహాలు వ్యక్తం చేశారని ఈవీఎం చిప్పులను ట్యాంపరింగ్ చేసి ప్రజా తీర్పును మార్చి వేయవచ్చునని అన్నారని కృష్ణంరాజు గుర్తు చేశారు. ప్రపంచంలో ఎక్కడ ఈవీఎంలను ఉపయోగించడం లేదని కూడా గతంలో చంద్రబాబు అన్నారని ఇప్పుడు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వీటిపై చంద్రబాబు తన వైఖరి ఏమిటో చెప్పాలని కృష్ణంరాజు డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబునాయుడు సాంకేతిక సలహాదారుడుగా పనిచేసిన వేమూరు హరికృష్ణ ప్రసాద్ తన అమెరికన్ మిత్రులు అలెక్స్ హాల్డార్ మెన్, రాస్ గోమ్ గ్రీస్ సహకారంతో ఎన్నికల సంఘం నుంచి దొంగిలించిన ఈవీఎం ను బహిరంగంగానే హ్యాక్ చేసి చూపించారన్నారు. ఈవీఎం దొంగతనం ఆరోపణపై హరికృష్ణ ప్రసాద్ అరెస్టు కూడా అయ్యారని కృష్ణంరాజు తెలియజేశారు. ప్రజా తీర్పు ఏకపక్షంగా, మెజార్టీలు అత్యధికంగా ఉండటంతో ప్రజల్లో ఈవీఎంలపై అనుమానాలు కలుగుతున్నాయి అన్నారు. బెటర్ ఆంధ్ర ప్రదేశ్ కన్వీనర్ సునీత లక్కంరాజు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడుకి సాంకేతిక సలహాదారుడుగా పనిచేసిన వేమూరి హరికృష్ణ ప్రసాద్ కూడా ఈవీఎంలను చాలా తేలికగా హ్యాక్ చేయవచ్చునని నిరూపించారన్నారు .హరికృష్ణ ప్రసాద్ గతంలో ఒక ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ను విజయవంతంగా టెంపర్ చేసి చూపించారని ఆమె గుర్తు చేశారు. స్ట్రాంగ్ రూముల్లో ఉన్న అన్ని ఈవీఎంలను ఒకేసారి హ్యాక్ చేయవచ్చునని కూడా హరికృష్ణ ప్రసాద్ చెప్పారని ఆమె తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం పార్టీ వారు ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమవుతున్న నేపథ్యంలో దీనిపై చంద్రబాబు నాయుడుతో పాటు ఎన్నికల సంఘం కూడా వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రబాబు విదేశీ పర్యటన పై కూడా ప్రజలకు అనేక సందేహాలు ఉన్నాయని అందువల్ల చంద్రబాబు నాయుడు ఎక్కడికి వెళ్లారు ఆ వివరాలు ప్రజలకు తెలియజేయాలని ఆమె కోరారు. ఆంధ్ర అడ్వకేట్ ఫోరం కన్వీనర్ బి అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఈవీఎం ను విజయవంతంగా హ్యాక్ చేసినందుకు వేమూరు హరికృష్ణ ప్రసాద్కు అమెరికాలో ఎలక్ట్రానిక్ ఫారిన్టీర్ ఫౌండేషన్ అనే సంస్థ ద పయనీర్ అనే అవార్డును ఇచ్చి సత్కరించిందన్నారు. చంద్రబాబు నాయుడు, ఆయన సాంకేతిక సలహాదారుడిగా పనిచేసిన హరికృష్ణ ప్రసాదులు ఈవిఎం లను హ్యాక్ చేయవచ్చునని చెప్పిన నేపథ్యంలో ప్రజల్లో పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయని వీటిని నివృత్తి చేయవలసిన బాధ్యత వారిపైనే కాకుండా ఎన్నికల సంఘంపై కూడా ఉందని అశోక్ కుమార్ అన్నారు .ఎన్నికల సంఘం వివరణ ఇవ్వకపోతే తమ వద్ద ఉన్న ఆధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పౌర సంఘాల ప్రతినిధులు తెలియజేశారు.

# చంద్రబాబు ముఖ్యమంత్రి, యార్లగడ్డ గెలవటం తో మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు

- పెద్ద అవుటపల్లి లోని బ్రదర్ జోసఫ్ తంబి పుణ్యక్షేత్రంలో 101 టెంకాయలతో మొక్కు తీర్చుకున్న టిడిపి నేతలు
- గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమికి మద్దతు పలికిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : - శ్రీమతి యార్లగడ్డ జ్ఞానేశ్వరి





**గన్నవరం,జూన్ 7 (వార్తాప్రభ) :** యార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించడం, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడంతో టీడీపీ నాయకులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. గన్నవరం నియోజకవర్గం, ఉంగుటూరు మండలం, పెద్ద అవుటపల్లి గ్రామానికి చెందిన మండల మహిళా అధ్యక్షురాలు మండవ రమ్యకృష్ణ .. యార్లగడ్డ వెంకట్రావు ఘన విజయం సాధించి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే బ్రదర్ జోసఫ్ తంబి గారి పుణ్యక్షేత్రంలో 101 టెంకాయలు కొట్టాలని మొక్కుకున్నారు. ఈ మేరకు పెద్ద అవుటపల్లి గ్రామ టిడిపి నాయకులు మరియు యార్లగడ్డ వెంకట్రావు సతీమణి యార్లగడ్డ జ్ఞానేశ్వరి సమక్షంలో ఆమె మొక్కును తీర్చుకున్నారు. ముందుగా ఆలయం చుట్టు ప్రదక్షిణ చేసి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం 101 టెంకాయలు కొట్టే కార్యక్రమాన్ని మెదటి టెంకాయ యార్లగడ్డ జ్ఞానేశ్వరీ చేతులమీదుగా కొట్టి మిగిలినవి మండవ రమ్యకృష్ణ దంపతులు మరియు గ్రామ ప్రముఖ టిడిపి నాయకులు సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన యార్లగడ్డ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గెలుపుకు కారణమైన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ గెలుపును గన్నవరం నియోజకవర్గ ప్రజల గెలుపుగా ఆమె అభివర్ణించారు. ఎన్నికల ప్రచార సమయంలో యార్లగడ్డ వెంకట్రావు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తారని, గన్నవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆయన అహర్నిశలు శ్రమిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండవ రమ్యకృష్ణ, లక్ష్మీ, శ్రీకాంత్, గ్రామ పార్టీ అధ్యక్షులు మున్నా రామకృష్ణ, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి కుందేటి చంద్రశేఖర్, కొండేటి కొండలరావు, కొండేటి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ విజయ్ బాబు, యార్లగడ్డ లక్ష్మయ్య, పరసా కిరణ్, వేగే సూర్యనారాయణ, మరీదు శ్రీధర్, గొట్టుముక్కల కృష్ణారావు, కుందేటి నాని, కట్నేని శివనాగేశ్వరరావు, గుండపనేని రాజేంద్ర, నవులూరు శివయ్య, వీరంకి రంగారావు, వీరంకి జోజిబాబు, మేడేపల్లి రమ, మల్లేశ్వరి, రాధిక, లావణ్య, సుజాత, సాయి ప్రత్యూష, విజయలక్ష్మి, యార్లగడ్డ లక్ష్మీ, యార్లగడ్డ కుమారి, యార్లగడ్డ రజనీ, యలమంచిలి మణి, యార్లగడ్డ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# విలేకర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,జూన్ 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను పాత్రికేయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన కాగిత కృష్ణ ప్రసాద్ ను కృత్తివెన్ను పాత్రికేయులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో మీడియా కీలక పాత్ర వహించిందన్నారు. మీడియా స్వేచ్ఛను కూడా గత ప్రభుత్వం హరించింది అన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నూతన సిఎస్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఏపిజెఏసి అమరావతి నాయకులు.



**అమరావతి, జూన్ 7 (వార్తాప్రభ) :** సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నూతనముగా బాధ్యతలు చేపట్టిన నీరబ్ కుమార్ ప్రసాద్ ని ఆయన చాంబర్ లో శుక్రవారం ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏపిజెఏసి అమరావతి స్టేట్ సెక్రటరీ జెనరల్ పలిశెట్టి దామోదరరావు,ఏపిరేవిన్యూసర్వీసెస్ అసోషియేషన్ కె.రమేష్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రామిశెట్టి వెంకటరాజేష్, ఏపీ మున్సిపల్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర్ దొప్పలపూడి, క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోషియేషన్ రాష్ట్రఅధ్యక్షులు యస్. మల్లేశ్వరరావు, ఏపీ జెఏసి అమరావతి మహిళా విభాగం చైర్ పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి డి.రత్నకుమారి, గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల అర్లయ్య, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.జి.ప్రసాధ్, యన్టీఆర్ జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేవరపల్లి శ్రీనివాస్, ఆర్టీసి ఇ.యు నాయకులు యం.శంకరరావు, తధితరులు కలసి ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర కమిటీ తరపున శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాజకీయాల్లో నిస్వార్ధంగా సేవలందించిన వ్యక్తి పంతం పద్మనాభం : ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** రాజకీయాల్లో నిస్వార్ధంగా ప్రజలకు సేవలందించిన వ్యక్తి పంతం పద్మనాభమని, ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్తామని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం వెంకటేశ్వరరావు నానాజీ అన్నారు. శుక్రవారం కాకినాడ కల్పన సెంటర్ వద్ద మాజీ మంత్రి పంతం పద్మనాభం విగ్రహానికి గౌరవార్ధం జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే పంతం నానాజీ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే వాళ్ళు చాలా తక్కువ మంది ఉంటారని, కానీ పంతం పద్మనాభం గారు తన రెండు వేల ఎకరాల భూమిని దళితులకు దానం చేసి,ఎంతో కీర్తి ప్రతిష్టలను పొందాలన్నారు.ఆయన స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించాలని, ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మంచి తరుణంగా భావిస్తున్నానన్నారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని, ప్రజలు ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. దేశ రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వానికి మెజారిటీలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు సుంకర పావని, నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, టిడిపి నాయకులు నులుకుర్తి వెంకటేశ్వర రావు, ,జనసేన నాయకులు,కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల కమిటీ సభ్యులు మల్లాడి రాజేంద్ర ప్రసాద్,ఆకుల వెంకట రమణ, కరెడ్ల గోవిందు,శిరంగు శ్రీనివాసరావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను యువత సద్వినియోగించుకోండి - కోమటి జయరాం

- వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్న యువత కు సర్టిఫికెట్స్ అందజేత







**మైలవరం,జూన్ 7 (వార్తాప్రభ) :** స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరాం (USA) యువత కు సూచించారు.స్థానిక మోస్ట్ ట్రస్ట్ మరియు మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తాధ్వర్యంలో కోయ సుధ పర్యవేక్షణలో 45 రోజులపాటు ఉచిత కంప్యూటర్,టైలరింగ్, బ్యూటిషియన్ స్పోకెన్ ఇంగ్లీషు, హాండ్ రైటింగ్, చెస్ లో మహిళల కు,విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు నిర్వహించారు.శిక్షణ పూర్తి చేసుకున్న వీరందరికి సంబంధిత దృవీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోమటి జయరాం హాజరయ్యారు.ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువతకు ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మోస్ట్ ట్రస్ట్ కమిటీ సభ్యులను, అలాగే గ్రామీణ ప్రాంతంలో ఒక చిన్న కుటుంబం నుంచి వచ్చి సమాజంలో అనేక ఒడిదుడుకులను ఎదొర్కొంటూ ఒక మహిళగా సమాజాని కి సేవలందిస్తున్న కోయ సుధ ను అభినందించారు. ప్రభుత్వం తరుపు నుంచి ఎలాంటి సహాయం కావాలన్నా సహకరస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అప్పసాని దుర్గ,సందీప్ (నన్ను ),మోస్ట్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కాటంనేని వెంకటేశ్వరరావు,అధ్యక్షులు చనుమోలు వరప్రసాద్,ఉపాధ్యక్షులు అడుసుమిల్లి విఠల్ బాబు,కోఆర్డినేటర్ వసుకుమార్,కోశాధికారి అమీర్ హంజ, కఠారి ఉమామహేశ్వరరావు,కార్యదర్శి జూలకంటి ప్రసాద్,డి.విజయలక్ష్మి, ఉష, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

# హస్తకళా ప్రదర్శన...అమ్మకం ప్రారంభం

**కాకినాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ డీసీసీ బ్యాంకు ప్రక్కన క్రాఫ్ట్ బజార్ ఉన్న ఖాళీ స్థలంలో 50,000 వెరైటీస్ మాస్తకళలు మరియు చేనేత ఎంపోరియం క్రాఫ్ట్ బజర్ ఈనెల 7 నుండి 20 రోజులు వరకు క్రాఫ్ట్ బజార్ పేరుతో నిర్వహించబడుతుంది. ఈ హస్తకళా ప్రదర్శన,అమ్మకాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యాపారవేత్త దుర్గ సోము ప్రసాద్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హస్తకళలు, చేనేత వస్తువులు ఉత్పత్తి ధరలకు విక్రయిస్తుండడంతో వినియోగదారులకు సరసమైన ధరలకు లభించే అవకాశం ఉన్నదన్నారు. వృత్తి కళాకారులకు ముఖ్యంగా చేనేత హస్తకళా ఉత్పత్తి దారులను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉన్నదన్నారు క్రాఫ్ట్ టజార్ పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాల్లో లభ్యమయ్యే వస్తువులను ఒకచోటకు తెచ్చి ప్రదర్శించడం, విక్రయిస్తుండడం ఒక ప్రత్యేక కళ అన్నారు. కాకినాడ కాకినాడ రురల్ ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.క్రాఫ్ట్ బజార్ అధ్యక్షులు సయెద్ మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో హైదరాబాదు మంచి ముత్యాలు, కళంకారీ, పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, సారంగపూర్ ఉడ్ కార్వింగ్ బ్లాక్ మెటల్, అగరబత్తులు, ఏటి కొప్పాక బొమ్మలు, బీట్స్ జెవెల్లరీ కార్పెట్స్ రాజస్థాన్ బెడ్ షీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటస్ డ్రెస్ మెటీరియల్స్, మైసూర్ రోజ్ టెరాకోట్, డోర్



కర్టెన్స్, దివాన్ సెట్స్, టాప్స్, కళంకారీ డ్రెస్ మెటీరియల్స్, నైటీస్, బ్యాగులు, పటియాలా సూట్స్, ఒరిస్సా ఆప్లిక్ వర్క్స్, స్టోన్ ఫోటోస్, మధుబాని పెయింటింగ్స్, బాంబూ వర్క్స్, వైట్ మెటల్, మెడిటేష్ ఫోటోస్, ఇంకా ఎన్నెన్నో రకరకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించి చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు.

# పరగడపున గోరువెచ్చని నీరు తాగితే ఈ సమస్యలన్నీ దూరం..




పరగడపున గోరువెచ్చని నీరు తాగితే ఈ సమస్యలన్నీ దూరం..ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఓ గ్లాసు గోరువెచ్చని నీరు తాగితే చాలా మంచిది. దీని వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి.అయితే, కేవలం నీరు తాగడమే కాదు, తాగే నీటి ఉష్ణోగ్రత కూడా చాలా ముఖ్యం. ఆయుర్వేదం ప్రకారం, ప్రతిరోజూ ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే ఏయే లాభాలున్నాయో తెలుసుకోండి.

**కండరాల నొప్పులు..** గోరువెచ్చని నీరు తాగితే మన పొట్టకి సంబంధించిన కండరాల నొప్పులు దూరమవుతాయి. ఎందుకంటే, గోరువెచ్చని నీరు వల్ల మన శరీరంలోని అన్ని భాగాలకు చేరే రక్తనాళాల్లో రక్తప్రసరణ బాగా జరుగుతుంది.

**మలబద్ధకం దూరం..** గోరువెచ్చని నీరు తాగితే శరీరంలోని ట్యాక్సిన్స్ దూరమై ఉబ్బరం, కడుపునొప్పి, అసౌకర్యం వంటి కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయి. గోరువెచ్చని నీరు ప్రేగు కదలికల్ని కంట్రోల్ చేసి, మలబద్ధకం సమస్యని దూరం చేస్తుంది.

**జీర్ణ సమస్యలు దూరం..** గోరువెచ్చని నీరు తాగితే శరీరంలోని అవసరమైన ట్యాక్సిన్స్ దూరమవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థకి మంచిది. మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం చేస్తుంది. మీకు మలబద్ధకం, అసిడిటీ, దగ్గు వంటి సమస్యలు ఉంటే గోరువెచ్చని నీరు తాగితే ఆ సమస్యలు దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు.

**బరువు కంట్రోల్..** ఉదయాన్నే గోరువెచ్చని నీరు తాగితే శరీర బరువు కంట్రోల్ అవుతుంది. ఆరోగ్య నిపుణులు చెబుతున్నట్లుగా, గోరువెచ్చని నీరు మన శరీర ఉష్ణోగ్రతని పెంచుతుంది. దీంతో మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో, మన బాడీలోని అదనపు కేలరీలు కరుగుతాయి. కిడ్నీలు కూడా చక్కగా పనిచేస్తాయి.

**చర్మ ఆరోగ్యం..** గోరువెచ్చని నీరు తాగితే ట్యాక్సిన్స్ దూరవుతాయి. ప్రేగు కదలికలు మెరుగవుతాయి. దీంతో మన చర్మం క్లీన్ అవుతుంది. వృద్ధాప్య లక్షణాలకి దూరమయ్యే ట్యాక్సిన్స్ దూరమై చర్మం మెరుస్తుంది.

# రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..



ఖర్జూరాలు తింటే ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి తినడానికి ఎంత రుచిగా ఉంటాయో ఇందులో గుణాలు ఆరోగ్యానికి అంతే మేలు చేస్తాయి. కాబట్టి, రోజూ వీటిని మీ డైట్లో యాడ్ చేసుకోవడం మంచిది. కాబట్టి రోజూ ఓ ఖర్జూరం తింటే కలిగే లాభాలేంటో తెలుసుకోండి.

**ఖర్జూరాల్లోని పోషకాలు..** ఖర్జూరాల్లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి 6, కెలు పుష్కలంగా ఉంటాయి.

**శక్తి పెరగడం..** ఖర్జూరంలోని పోషకాలు శక్తిని పెంచుతాయి. ఇందులోని గ్లూకోజ్ శరీరానికి మేలు చేస్తుంది. అందుకే, ఉపవాసం ఉన్నవారు ఈ డేట్స్ని తింటారు.

**జీర్ణక్రియ..** ఖర్జూరాల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియని మెరుగ్గా చేసి ప్రేగు కదలికల్ని సులభతరం చేస్తుంది. ఖర్జూరాలని తింటే మలబద్ధకం దూరమవుతుంది.

**గుండె ఆరోగ్యం..** ఖర్జూరాలని రెగ్యులర్గా తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వీటిలో కేలరీలు తక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, వీటిని తింటే గుండె ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**బ్లడ్ షుగర్ లెవల్స్..** ఖర్జూరాలు రక్తంలోని చక్కెర స్థాయిలను కంట్రోల్ చేస్తుంది. ఇది సహజమైన తీపిని కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా, స్థిరంగా పెంచుతాయి.

**బరువు తగ్గడం..** ఇందులోని పీచు, ఇతర పోషకాలు కడుపు నిండుగా ఉండేలా చేస్తుంది. ఇది మొత్తం కేలరీలను తగ్గించి బరువు కంట్రోల్ చేయడంలో సాయపడుతుంది.

**బ్రెయిన్ పనితీరు, ఎముకల ఆరోగ్యానికి..** ఖర్జూరాల్లో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్రెయిన్ పనితీరుకి హెల్ప్ చేస్తాయి. ఖర్జూరాల్లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలకి ఇవన్నీ చాలా అవసరం. కాబట్టి, వీటిని రోజూ తినడం మంచిది.

# ఎన్నికలు సజావుగా జరిపినందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ కి అభినందనలు తెలియజేసిన ఐక్యవేదిక

- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు కొంతమంది పోలీస్ మరియు ఎన్నికల అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహంపై చర్యలు తీసుకోవాలి.
- ఐక్యవేదిక చైర్మన్ కె.ఆర్ సూర్యనారాయణ



**అమరావతి,జూన్ 7 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఎన్నికలను చాలా ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించారని ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా ని కలిసి వారి కార్యాలయంలో ఐక్యవేదిక చైర్మన్ గారు మరియు ఐక్యవేదిక సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పోస్టల్ బ్యాలెట్ విషయంలో గాని చాలా సున్నితంగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిపించడంలో ఎన్నికల అనంతరం కౌంటింగ్ కేంద్రాల వద్ద పూర్తిసాయి భద్రత ఏర్పాటు చేయడంలో మీ పాత్ర కీలకమని కొనియాడారు. రాష్ట్రంలో చాలా సున్నితమైన ఎన్నికలు ఈ దెఫా జరిగాయని ఇలాంటి సున్నితమైన ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించిన మీకు ఉద్యోగా ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ సంఘాల ఐక్యవేదిక తరపున అభినందనలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక రాష్ట్రంలో జరిగిన అంతర్గత సమావేశాలకు కావాలని ఆటంకాలు సృష్టించి వారి పరిధిలో లేని అంశంపై వాళ్ల పరిదికిమించి ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా నెల్లూరు మరియు శ్రీకాకుళంలో జరిగిన అంతర్గత సమావేశాలపై అక్కడ సబ్ ఇన్స్పెక్టర్ ఉద్యోగస్తులపై అనుచితంగా ప్రవర్తించిన విషయాన్ని ప్రధాన ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ని కలిసిన వారిలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బాజీ పఠాన్, వైస్ చైర్మన్ కేదారేశ్వర, ట్రెజరర్ జి రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగంటి శ్రీనివాస్ రావు, కిషోర్ మరియు బ్రహ్మాజీల పాల్గొన్నారు .

# ఏపీలో కూటమి విజయంపై సినీ నటుడు సుమన్ కీలక వ్యాఖ్యలు!

- కూటమి విజయం కోసం పవన్ చాలా కష్టపడ్డారని సుమన్ కితాబు
- ఏపీలో వెనుకబడ్డ సినీ ఇండస్ట్రీపై పవన్, చంద్రబాబు ఫోకస్ చేయాలని విజ్ఞప్తి
- అమరావతిని అమెరికాలా చేయాలంటే కేవలం చంద్రబాబుతోనే సాధ్యమన్న సుమన్

వార్తాప్రభ సినిమా..




ఏపీలో టీడీపీ కూటమి అఖండ విజయంపై నటుడు సుమన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌లపై ఆయన ప్రశంసలు కురిపించారు. రాష్ట్ర ప్రజలు స్వచ్ఛంగా తీర్పు ఇచ్చారని చెప్పిన సుమన్.. ఈ గెలుపు ఎవరూ ఊహించలేదన్నారు. కూటమి విజయం కోసం పవన్ చాలా కష్టపడ్డారని తెలిపారు. ఏపీలో సినీ ఇండస్ట్రీ బాగా వెనుకపడిపోయిందని, షూటింగ్స్ పెరిగేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంలో చంద్రబాబు, పవన్ ఫోకస్ చేయాలని ఆయన సూచించారు. ఇక అమరావతిని అమెరికాలా చేయాలంటే అది కేవలం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ ఆర్కిటెక్చర్ కూడా బాబుగారేనని సుమన్ అభివర్ణించారు. నిర్మించేవాళ్లు ఒక్కరే ఉంటారని, కానీ విధ్వంసం చేసేవాళ్లు చాలా మంది ఉంటారన్నారు. చంద్రబాబుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఇక బీజేపీ కూడా ఏపీలో బాగానే పుంజుకుందన్నారు. దేశాభివృద్ధికి ప్రజలు ప్రధాని మోదీకి సహకరించాలన్నారు.

# మున్సిపల్ ఆఫీస్‌కు సర్దార్ కఠారీ పేరు.. రాజేంద్రనగర్ పార్క్‌కు స్వర్గీయ రావి పేర్లు పెట్టాలి : వెనిగండ్ల రాము

- గుడివాడ మున్సిపల్ కార్యాలయానికి స్వర్గీయ సర్దార్ కటారి సత్యనారాయణ పేరు.. రాజేంద్రనగర్ పార్క్ కు స్వర్గీయ రావి శోభనాద్రి చౌదరి పేర్లు పెట్టాలంటూ వెనిగండ్ల రాము ప్రతిపాదనలు.. హర్షం వ్యక్తం చేస్తున్న గుడివాడ నియోజకవర్గ ప్రజలు..



**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** గుడివాడ మున్సిపల్ కార్యాలయానికి స్వర్గీయ సర్దార్ కటారి సత్యనారాయణ పేరు, అలాగే రాజేంద్రనగర్ పార్కు కు స్వర్గీయ రావి శోభనాద్రి చౌదరి పేర్లు పెట్టాలంటూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రతిపాదన చేసారు. ఈ మేరకు ప్రతిపాదన లేఖపై రాము సంతకం చేసారు. తదనంతరం ప్రతిపాదన లేఖను తన ప్రతినిధుల ద్వారా మున్సిపల్ కమిషనర్ కు రాము పంపించారు. మున్సిపల్ కార్యాలయానికి కటారి సత్యనారాయణ.. రాజేంద్రనగర్ పార్కుకు శోభనాద్రి చౌదరి ల పేర్లు పెట్టడం ద్వారా.. మహనీయులకు గొప్ప నివాళీ అర్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా బడుగు, బలహీన, పేద వర్గాల, సంక్షేమానికి సర్దార్ కటారి సత్యనారాయణ మరియు స్వర్గీయ రావి శోభనాద్రి చౌదరీ లు ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా మహనీయుల సేవలు భవిష్యత్తు తరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. నేను మాటల మనిషిని కాదు చేతన మనిషిని అని ముందే చెప్పాననీ, ఈ క్రమంలో మున్సిపల్ కార్యాలయానికి స్వర్గీయ కటారి సత్యనారాయణ పేరు పెట్టిన తర్వాతే కార్యాలయంలో అడుగు పెడతానని స్పష్టం చేశారు. రాము ఈ ప్రతిపాదన సంతకం చేస్తున్న సమయంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ లో క్రీడల అభ్యున్నతి.. క్రీడాకారులను.. ప్రోత్సహించడంలో తాను అన్నివేళలా ముందే ఉంటాను

- చిన్నారులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ.. వారితో మాట్లాడిన ఎమ్మెల్యే రాము..
- రామును ఘనంగా సత్కరించిన స్టేడియం కమిటీ జీవితకాల సభ్యులు, క్రీడాకారులు..
- మా.. అందరి అంతిమ లక్ష్యం క్రీడాకారులను ప్రోత్సహించడమే.. వెనిగండ్ల రాము





**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** గుడివాడలో క్రీడల అభ్యున్నతి.. క్రీడాకారులను ప్రోత్సహించడంలో తాను అన్నివేళలా ముందే ఉంటానంటూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. శుక్రవారం గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము నివాళులర్పించారు. ముందుగా స్టేడియంలోని ఉద్యోగులు మరియు సిబ్బందిని రాము పరిచయం చేసుకున్నారు. తదనంతరం రామును జీవితకాల సభ్యుడు నర్రా రత్న శేఖర్ మరియు స్టేడియం మేనేజర్ సత్యనారాయణ మరియు క్రీడాకారులు ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో స్టేడియం విస్తీర్ణత, నిర్మాణాలు, స్టేడియంలో అందిస్తున్న క్రీడల శిక్షణ వివరాలను సిబ్బంది రాముకు తెలియజేసారు. తదనంతరం మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ మరియు ఎన్టీఆర్ స్టేడియం జీవితకాల సభ్యుడు యలవర్తి శ్రీనివాసరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, తదితర ప్రముఖులతో కలిసి.. స్టేడియం కోచ్ లు.. మరియు క్రీడాకారులతో ఎమ్మెల్యే రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఎంతో ఘనత కలిగిన గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం లో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గుడవాడ లో క్రీడాకారుల అభ్యున్నతికి.. క్రీడలను ప్రోత్సహించడంలో తాను అన్నివేళలా ముందే ఉంటానన్నారు. అలాగే స్టేడియంలో శిక్షణ ఇచ్చే విభాగాలు మరిన్ని పెరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ముఖ్యంగా స్టేడియం అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేస్తామని పేర్కొన్నారు. స్టేడియంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులు, జాతీయస్థాయిలో పతకాలు సాధించి మన గుడివాడకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం జీవితకాల సభ్యులు గుండిమెడ రాఘవేంద్రరావు, బొగ్గారపు తిరుపతయ్య, సీనియర్ టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, పలువురు జీవితకాల సభ్యులు, పలు క్రీడా విభాగాలకు కోచ్ లు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కొడాలి నాని ఇంటిపై కోడిగుడ్లతో దాడి.. గుడివాడలో ఉద్రిక్తత



**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** మాజీ మంత్రి కొడాలి నాని ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. కృష్ణా జిల్లా గుడివాడలోని ఆయన ఇంటిపై టీడీపీ శ్రేణులు దాడి చేశాయి. ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని కొడాలి నాని గతంలో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో కొడాలి నాని తన సవాల్‌ను నిలబెట్టుకోవాలంటూ తెలుగు యువత నేత పొట్లూరు దర్శిత్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఆయన ఇంటి ముట్టడికి ప్రయత్నించాయి. ఈ క్రమంలోనే గుడివాడ వన్‌టౌన్ సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడటం సరికాదంటూ వారించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవటంతో పోలీసులు, టీడీపీ వర్గాల మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ క్రమంలోనే కొంతమంది టీడీపీ కార్యకర్తలు పోలీసులను తోసుకుని కొడాలి నాని ఇంటివైపు పరుగులు తీశారు. నాని ఇంటి ఎదుట జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. అనంతరం టపాసులు కాలుస్తూ డౌన్ డౌన్ కొడాలి నాని అంటూ కేకలు వేశారు. ఈ క్రమంలోనే మైక్ పట్టుకుని కొంతమంది పరుష పదజాలం ఉపయోగించారు. గుడివాడలో కొడాలి నానికి కౌంట్‌డౌన్ స్టార్ అయిందన్న టీడీపీ కార్యకర్తలు.. ఇది ట్రైలర్ మాత్రమేనని హెచ్చరించారు. చంద్రబాబు మళ్లీ సీఎం అయితే.. రాజకీయ సన్యాసం చేస్తానని ఛాలెంజ్ చేసిన కొడాలి నాని మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. టీడీపీని నామరూపాలు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికిన కొడాలి నాని తానే ఓడిపోయాడంటూ ఎద్దేవా చేశారు. మరోవైపు 2024 ఎన్నికల్లో గుడివాడ నుంచి వైసీపీ తరుఫన పోటీ చేసిన కొడాలి నాని.. టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము చేతిలో పరాజయం పాలయ్యారు. 2004 నుంచి వరుసగా గెలుపొందుతూ వస్తున్న కొడాలి నానికి ఈ సారి ఓటమి తప్పలేదు. వెనిగండ్ల రాము చేతిలో 50 వేల పైచిలుకు ఓట్ల తేడాతో కొడాలి నాని ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలోనే కొడాలి నాని ఇంటి వద్ద టీడీపీ శ్రేణులు నినాదాలు చేస్తూ హంగామా సృష్టించాయి.

# ఎన్డీయే హయాంలో ప్రారంభంమైది... మళ్లీ ఎన్డీయే కూటమిలోనే ప్రారంభిస్తాం

- 3 నెలల్లో మోరంపూడి ఫ్లై ఓవర్ వంతెన ప్రారంభిస్తాం
- జాతీయ రహదారిపై ఇంకా నాలుగు ఆర్ఓబీలు రావాల్సి ఉంది
- మాజీ భరత్ వల్ల అవన్నీ వెనక్కి పోయాయి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- అధికారులతో మోరంపూడి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులపై సమీక్ష



**రాజమహేంద్రవరం,జూన్ 7 (వార్తాప్రభ) :** మోరంపూడి ఫ్లై ఓవర్ వంతెన నిర్మాణం నాడు ఎన్డీయే కూటమి హయాంలో ప్రారంభించగా మరో రెండు మూడు నెలల్లో ఎన్డీయే కూటమి హయాంలో ప్రారంభించుకోబోతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. దాదాపుగా పూర్తి కావచ్చిన మోరంపూడి ఫ్లై ఓవర్‌ను శుక్రవారం ఆయన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఎన్‌హెచ్ఏఐ అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ ఎన్డీయే అధికారంలో ఉందని, 2019లో ప్రభుత్వం మారిందన్నారు. అయితే అప్పటి ఎంపీ మాగంటి మురళీమోహన్ కృషి కారణంగానే మోరంపూడి ఫ్లై ఓవర్ మంజూరయ్యిందన్నారు. దాని నిర్మాణానికి శంకుస్థాపన కూడా ఆయన హయాంలోనే జరిగిందన్నారు. అటు తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ హయాంలో వంతెన నిర్మాణానికి మళ్లీ శంకుస్థాపన చేయగా ఆ కార్యక్రమానికి హాజరైన నిత్తిన్ గడ్కరీ కొత్త పని కాదు అనే ఉద్దేశంతోనే పూజలు చేశారని ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. అయితే నాడు గాల్లో నెగ్గిన స్థానిక మాజీ ఎంపీ (అతని పేరు ఉచ్చరించేందుకు కూడా తాను సాహసించడం లేదన్నారు) మోరంపూడి ఫ్లై ఓవర్‌ను తానే మంజూరు చేయించినట్టు తప్పుడు ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. కేవలం అతని తప్పిదం వల్లే వంతెన నిర్మాణం చాలా ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం ఇంజనీర్లు, అధికారులను అడగ్గా వాతావరణం అనుకూలిస్తే రెండు మూడు నెలల్లో వంతెన ప్రారంభించవచ్చని అంటున్నారని తెలిపారు.

**గుమస్తా పని... కమీషన్ కోసం కక్కుర్తి..** స్థానిక మాజీ ఎంపీ మోరంపూడి ఫ్లై ఓవర్ విషయంలో చేసిందని కేవలం గుమస్తా పని మాత్రమేనని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. రోజూ రావడం ఏదో తానే ఇంజనీర్ అయినట్టు నెత్తిన ఒక టోపీ పెట్టుకుని చెయ్యి పైకి ఎత్తి బిల్డప్ ఇవ్వడంతో అతను కాలయాపన చేశాడని దుయ్యబట్టారు. పద్దులు రాసుకోవడం, ఎక్కడ ఎంత కమీషన్ వస్తుందో లెక్కలు వేసుకోవడమే ఆ గుమస్తా నిత్యకృత్యంగా పని చేశాడన్నారు.

**మా హయాంలో ఎలాంటి నిర్లక్ష్యం జరగదు..** క్రమశిక్షణకు..పద్ధతికి మారు పేరైన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి హయాంలో ప్రజల సంక్షేమం విషయంలో కానీ, అభివృద్ధి విషయంలో కానీ ఎలాంటి నిర్లక్ష్యం జరగదని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. రెండు మూడు నెలల్లో మోరంపూడి ఆర్ ఓ బీ ప్రారంభిస్తామన్నారు. ప్రొటో కాల్ ప్రకారం ఎంపీ పురంధేశ్వరి, స్థానిక ఎమ్మెల్యేగా తాను, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అందరూ ఉంటారు. అలాగే ఇక్కడ గుమస్తా పని చేసిన మాజీ ఎంపీని కూడా పిలుస్తామి చమత్కరించారు.

**నిర్మాణం పనులు..** నగరంలో చేపట్టాల్సి పనులు చాలా ఉన్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించాల్సి ఉందన్నారు. తాము అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఎన్నికల నేపథ్యంలో తాము ప్రకటించిన మ్యానిఫెస్టోకు కట్టుబడి ఉన్నామన్నారు. రెండు మూడు నెలల్లో రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభిస్తామన్నారు. దానిని ఎంపీ పురంధేశ్వరి వారి దృష్టిలో కూడా పెట్టామని, ఆమెను మ్యాచింగ్ ఫండ్ అడుగుతామన్నారు. పాత లారీ స్టాండ్ స్థలంలో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణం కోసం నిధులు అడిగామన్నారు.

**గెలిస్తే పోటు గాళ్లు.. ఓడిపోతే ఈవీఎంల తప్పా..?** ప్రజలు ఇచ్చిన తీర్పు జీర్ణించుకోలేకతున్న వైసీపీ వారు మాటలు వింటుంటే నవ్వోస్తోందన్నారు. ఓడిపోతే ఈవీఎంల్లో తప్పు..నెగ్గితే తోపు తురుము ఇదా వారి పద్ధతి అంటూ ప్రశ్నించారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్. ఎందుకు ఓడిపోయామో ఒకసారి సమీక్షించుకోవాలని సలహా ఇచ్చారు. మన జాతీయ రహరిపై ఇంకా నాలుగు ఫ్లై ఓవర్లు రావాల్సి ఉందని, అయితే మాజీ ఎంపీ తెలిసి తెలియని భాషలో ఏం అడిగాడో తెలియదు కానీ అవి వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ఆ నాలుగు ఫ్లై ఓవర్లను వెనక్కి తీసుకువస్తామని పురంధేశ్వరి చాలా స్పష్టంగా చెప్పారన్నారు. ఈ ఫ్లై ఓవర్ ప్రారంభించే ముందు ఇక్కడ మృతి చెందిన కుటుంబాలకు ఆహ్వానం ఇస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.

# ముగిసిన గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరం

- వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానం



**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ తృతీయ శ్రేణి శాఖా గ్రంథాలయం, రాజేంద్రనగర్ నందు వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు అట్లూరి తిరుమలరావు పిల్లల నుద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానం అని, గ్రంథాలయం ను అందరూ సద్వినియోగ పరుచుకోవాలని ప్రసంగించారు. యార్లగడ్డ సరోజిని దేవి మాట్లాడుతూ గ్రంథాలయంలో మంచి జ్ఞానం పెంచే నిధి వుందని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని విశదీకరించారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయటమైనది. అనంతరం గ్రంథాలయ నిర్వహకురాలు పి. శాంతి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# మానవ సేవే మాధవ సేవ

- శాంతి వృద్ధాశ్రమం, కరుణా పీఠం వృద్ధాశ్రమాల్లో అన్నదానం, దుప్పట్లు పంపిణీ..



**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరు రోడ్ లోని శాంతి వృద్ధాశ్రమం మరియు కరుణా పీఠం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం మరియు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కీ।। శే।। బత్తుల వీర రాఘవమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా.. ఆమె కుమారులు బత్తుల వెంకట ప్రసాద్ (ఫేమస్ టైలర్) బత్తుల సుధాకర్, కంచర్ల సామ్రాజ్యం లు వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కేశం శెట్టి అజయ్ కుమార్, అత్తులూరి బాలాజీ, నల్లం శ్రీనివాస్, పెదసనగంటి గోపి మాధవ్, దేవస్థానం మాజీ సభ్యులు కంతేటి హరిబాబు, దేవి చరిత్రశ్రీ, మోహిత్ అభిరామ్, మానస లక్ష్మి, చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ కుటుంభానికి 5 లక్షల ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి కొడాలి నాని



**గుడివాడ,జూన్ 7 (వార్తాప్రభ) :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఎన్నికల ఫలితాలు చూసి ఎవరు ఆధైర్యపడవద్దని మాజీ మంత్రి కొడాలి నాని పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి కొడాలి ఓటమిని తట్టుకోలేక వాలంటీర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. స్థానిక రూరల్ మండల పరిధిలోని సైదేపూడి గ్రామానికి చెందిన పిట్ట అనిల్ మాజీ మంత్రి కొడాలి నాని ఓటమి చెందిన విషయం తెలిసిన వెంటనే ఫ్యాన్ కి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం సాయంత్రం విషయం తెలుసుకున్న కొడాలి నాని మృతుని ఇంటికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రూ।। 5లక్షలు అర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో వారికి అన్ని విధాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో పాటు నేను అండగా ఉంటానని కొడాలి నాని భరోసా ఇచ్చారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188